Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4
సంచిక : 51

ఆదివారం, జూలై.30,2023

పేజీలు - 8 వెల - రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## టిఆర్ఎస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన బోయిన్పల్లి



ఎల్కతుర్తి జూలై 29 (ప్రజా మంటలు) : ఎల్కాతుర్తి మండలంలోని గోపాలపూర్ గ్రామంలో, టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ పోల్నేని రాజేశ్వర రావు ఇటీవల అనారోగ్యముతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ లు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబాన్ని అన్ని విదాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగెడ నాగేష్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గోడిశాల సమ్మయ్య గౌడ్, టిఆర్ఎస్ నాయకులు ఎల్తూరి స్వామి, గోల్లే మహేందర్, సర్పంచి మాసిపెద్ది భాస్కరరావు, ఎంపీటీసీ యశోద రాజేశ్వరరావు, తదితరులు ఉన్నారు.



## అసెంబ్లీ సమావేశాలకు అంతా రెడీ

హైదరాబాద్, : తెలంగాణ శాసనసభ, శాసనమండలి సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. ఆగస్టు 3వ తేదీ నుంచి సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వర్షాకాల అసెంబ్లీ సమావేశాలకు సిద్ధమైంది తెలంగాణ సర్కార్. ఆగస్టు ఆగస్టు 3 నుంచి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇదే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో... శాసనసభ సమావేశాలు వాడీవేడీగా సాగే అవకాశం ఉంది. ఇక ఈ సమావేశాల్లో ప్రభుత్వం పలు కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉంది. ఈ ఏడాదికి సంబంధించి ఇవే చివరి అసెంబ్లీ సమావేశాలు కావటంతో? అన్ని వర్గాల్లో ఆసక్తి నెలకొంది.



## బండి సంజయ్‌కు కీలక పదవి

**జాతీయకార్యదర్శిగా నియామకం**
**డికె,అరుణ, సత్యకుమార్ పదవులు యధాతథం**
**జాతీయకార్యవర్గం పునర్వ్యవస్థీకరణ**

న్యూఢిల్లీ, : బీజేపీ తెలంగాణ ఎంపీ బండి సంజయ్‌కు ప్రమోషన్ లభించింది. ఆయనకు అధిష్ఠానం కీలక పదవి అప్పగించింది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి సంజయ్‌ను నియమిస్తూ జాతీయ నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలోనే డీకే అరుణను జాతీయ ఉపాధ్యక్షురాలిగా కొనసాగిస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు నడ్డా ఉత్తర్వులు జారీచేశారు. ఇక ఏపీ బీజేపీ నేత సత్యకుమార్‌కు సైతం మరోసారి జాతీయ కార్యదర్శిగా అవకాశం కల్పిస్తూ బీజేపీ నిర్ణయం తీసుకుంది. తెలంగాణ పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్ ను తప్పించిన అధినాయకత్వం ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా పార్టీలో అసంతృప్తిని చల్లార్చే ప్రయత్నం చేసింది.. జాతీయ స్థాయిలో ఉన్నతమైన పదవిని కట్టబెట్టింది.



## కన్నీటి సంద్రంలో మోరంచపల్లి

**వర్షాలు అగిపోవడంతో తేరుకుంటున్న జనం**
**మరో ఇద్దరి మృతదేహాలు గుర్తింపు**

జయశంకర్ భూపాలపల్లి, : జిల్లాలో వర్షాలు తీవ్ర విషాదాన్ని నింపగా, ప్రజలు మెల్లగా కోలుకుంటు న్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ఇళ్లను దెక్కుంటున్నారు. పోయిన సామాన్లు, తడిసిన వస్తువులను మెలగా బయటకు తెస్తున్నారు. భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామంలో మోరంచవాగు పొంగిపొర్లడంతో ఊరు మొత్తం వరదల్లో మునిగిపోయింది. మరోవైపు జిల్లాలో వరద బీభత్సానికి 11 మంది మృతి చెందారు. మరో ఏడుగురు ఆచూకీ గల్లంతయ్యారు.. వరద ఉధృతితో ఊళ్లు మొత్తం తమ రూపురేఖలకు కోల్పోయాయి.

## రాహుల్‌కు పెళ్లి చేయండి..

**సోనియా గాంధీతో మహిళా రైతులు**

న్యూఢిల్లీ: కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పెళ్లి ప్రస్తావన మరోసారి తెరపైకి వచ్చింది. ఆయనకు పెళ్లి చేయాలని తల్లి సోనియా గాంధీతో మహిళా రైతులు అన్నారు. స్పందించిన ఆమె తగిన అమ్మాయిని చూడాలని వారికి తెలిపారు. అలాగే అక్కడే ఉన్న రాహుల్ గాంధీ కూడా దీనిపై స్పందించారు. తన పెళ్లి తప్పక జరుగుతుందని వారికి చెప్పారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ప్రజలతో మమేకం అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, కుమారుడు రాహుల్ గాంధీ, కుమార్తె, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీని హర్యానాకు చెందిన కొందరు మహిళా రైతులు శనివారం కలిశారు. తన నివాస ంలో కలిసిన వారికి సోనియా గాంధీ విందు కూడా ఇచ్చారు. కాగా, సోనియా గాంధీతో మాటల సందర్భంగా ఒక మహిళా రైతు రాహుల్ గాంధీ పెళ్లి ప్రస్తావన తెచ్చింది.



రాహుల్‌కు పెళ్లి చేయాలని ఆమె అన్నది. దీనికి సోనియా గాంధీ నవ్వుతూ బదులిచ్చారు. అతడి కోసం అమ్మాయిని చూడాలని ఆ మహిళా రైతుతో అన్నారు. అలాగే అక్కడే ఉన్న రాహుల్ గాంధీ కూడా దీనిపై స్పందించారు. 'అది (పెళ్లి) జరుగుతు ంది' అని ఆయన అన్నారు. మరోవైపు, హర్యానాకు చెందిన మహిళా రైతులు కలిసిన విషయాన్ని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. కొంతమంది ప్రత్యేక అతి థులు తమను కలిశారని, గుర్తించుకో దగిన రోజని పేర్కొన్నారు. దేశీ నెయ్యి, తీపి లస్సీ, ఇంట్లో తయారు చేసిన పచ్చళ్లు వంటివి తమకు బహుమతిగా ఇచ్చినట్లు చెప్పారు. దీనికి సంబంధించి న ఒక వీడియో క్లిప్‌ను షేర్ చేశారు.

## వరదబాధితులకు ఏదీ అండ..?

**జిల్లా పర్యటనలో ఈటెల విమర్శలు**



కరీంనగర్: వరదసాయం అందించడంలోనూ, వరద బాదితులను ఆదుకోవడంలోనూ ప్రభుత్వం విఫలమ య్యిందని బిజెపినేత, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ విమర్శించా రు. జిల్లాలోని జమ్మికుంట, ఇళ్ళందకుంట మండలాల్లో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పర్యటించారు. వర్షాలకు తెగిన రోడ్లు, బ్రిడ్జి,కల్వర్టులను ఈటల పరిశీలించా రు. జమ్మికుంట హౌసింగ్ బోర్డు, అంబేద్కర్ కాలనీల్లో ఇండ్లు నీట మునిగిన బాధితులను పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ... ఇండ్లు నీట మునిగిన బాధితుల పట్ల ప్రభుత్వ స్పందన కరువని విమర్శించారు. బాధితులను ఫంక్షన్ హాల్లో పెట్టి అన్నం పెట్టారని.. పరిహారానికి మాత్రం దిక్కులేదన్నారు. ఒక్కో బాధిత కుటుంబానికి రూ.25 వేలు ఆందజేయాలని డిమాండ్ చేశారు. తెగిన రోడ్లు, చెరువులు, కల్వల ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేపట్టాలన్నా రు.చెరువుల కింద ఉన్న వ్యవసాయ భూములు కోతకు గురయ్యాయన్నారు.

## ధర్మపురిలో ఘనంగా మొహర్రం వేడుకలు

**అశూర్ ఖానా వద్ద ఏర్పాటు చేసిన అగ్నిగుండం**

రామ కిష్టయ్య సంగన భట్ల...

ధర్మపురి జులై 29 (ప్రజా మంటలు) : సనాతన సాంప్రదాయాలకు, ప్రాచీన భార తీయ సంస్కృతికి, మత సామరస్యానికి ప్రతీకయైన ధర్మపురి పట్టణంలో శని వారం మొహర్రం వేడుకలు ఘనంగా, వైభవంగా జరిగాయి. క్షేత్రంలో శతాబ్దాలుగా హిందువులూ, ముస్లిం సోదరులూ సమిష్టిగా జరుపుకోవడం సనాతన వారసత్వ సాంప్రదాయంగా ఆచరణ కాగా, అట్టి రోజును ఇస్లాం మతస్తులు త్యాగదినంగా పరిగణించి మొహర్రం పండగ జరుపు కోవడం ప్రాచీనాచారం. ధర్మసంస్థాపనార్థం హజ్రత్ ఇమాం హుస్సేన్, హసన్లు తమ ప్రాణాలను అర్పించి 1780 సంవత్సరాలు గడిచినా అమరవీరుల త్యాగాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో స్మరిస్తూ, అమరుల త్యాగ శీలతకు జోహార్లను అర్పించడం, హసన్, హుస్సేన్ త్యాగ శీలతకు ప్రతీకగా పీర్ల దినాన్ని




జరుపుకుంటూ అమర వీరులను స్మరించడం పూర్వాచారం. బాణాలతో దారుణంగా అమర వీరులను హతమార్చి, తలను మొండెంనుండి వేరుచేసి, చేతులను ఖండించి బాణా లకు, బరిసెలకు తగిలించుకుని నాట్య విన్యాసాలు చేసిన నేపథ్యంలో, అట్టిరోజును ఇస్లాం మతస్తులు త్యాగదినంగా పరిగణించి మొహర్రం పండగ జరుపుకుంటారు. హుస్సేన్ త్యాగ శీలతకు ప్రతీకగా పీర్ల దినాన్ని జరుపుకుంటూ అమర వీరులను స్మరిస్తారు.

స్థానిక ముస్లిం మత పెద్దలు కథనం ప్రకారం గోల్కొండ రాజ్యాన్నేలిన మహమ్మద్ కులీ కుతుబ్షా (1580–1612) పరిపాలనా సమయంలో ధర్మపురి క్షేత్రంలో అశూర్ ఖానా ఏర్పాటు చేసినట్లు చేసి, ఇమాం హుస్సేన్ మరియు ఖాసింల పేర పీర్లను నెలకొల్పడం జరిగిందని చెపుతారు. క్షేత్రంలోని రెండు మసీదులకు సంబంధించి వారం రోజులపాటు హిందూ, ముస్లిం సోదరులు కలిసిక ట్టుగా పీర్లను నెలకొల్పి, పదవ రోజు గోదావరి నదికి వేలాదిమంది తోడు రాగా వెళ్ళి పరిసమాప్తి గావించడం పరంపరానుగతంగా వస్తున్న ఆచర ణలో భాగంగా, చివరి రోజైన పీర్ల పండగ సందర్భంగా శని వారం సాయంత్రం పెద్ద సంఖ్యలో సంతానహీనులైన హిందూ స్త్రీలు మొక్కులు చెల్లించుకోగా, పిల్లలు, పెద్దలు తేడాలేక పులుల మరియు ఇతర వేషా లతో విన్యాసాలు చేస్తూ, ఆడుతూ డబ్బులు ప్రోగుచేసుకోవడం జరి గింది. ఈసందర్భంగా అశూరనా సమీపాన పెద్ద అగ్నిగుండం ఏర్పా టుచేసి, చుట్టూ ఆనందంతో తిరగడం, పీర్లతోపాటు సవారీలను తీసుకె ళ్ళడం ధర్మపురి క్షేత్రానికే పరిమితమైన సనాతన ఆచారంగా వస్తున్న నేప థ్యంలో ముందుగా, శుక్ర, శని వారాలలో వరుసగా ఉదయా త్పూర్వం అశూర ఖా నా నుండి పీర్లను స్థానిక శ్రీరామలింగేశ్వరాయలం వద్దకు తెచ్చి, సరిహత్తులు నిర్వహించి, తిరిగి వెళ్ళి, శనివారం సాయంత్రం అశేష హిందూ, ముస్లిం జనవాహిని వెంటరాగా, ప్రధాన రహదారిగుండా గోదావరి వరకు వెళ్ళి, నదినీటిలో నిమజ్జనం గావించి, పరిసమాప్తి చేశారు. రోడుకిరువైపులా నిలిచిన ప్రజలు ఈకార్యక్రమాన్ని సాంతం వీక్షించారు.



## ప్రజానాడి




## పంట నష్ట పరిహారం చెల్లింపులో నిర్లక్ష్యం : డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్

ధర్మపురి జులై 29 (ప్రజా మంటలు) : గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు గోదావరి నదిని ఆనుకొని ఉన్న గ్రామాల్లో వరదలు వచ్చి సాగు చేసుకున్న పొలంలో ఇసుక మేటలు వేసి రైతులు తీవ్రంగా నష్టపోయిన నేపథ్యంలో నష్ట పరిహారం చెల్లింపులో నిర్లక్ష్యం ఎందుకు జరిగిందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ ప్రశ్నించారు. శనివారం రోజున ఉమ్మడి కరీంనగర్ జెడ్పీ చైర్మన్, జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తమ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... ధర్మపురి నియోజవర్గంలో చాలా వరకు ప్రజలు ప్రత్యక్షంగా పరోక్షంగా వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నరని, గత సంవత్సరం వరదల వల్ల కేవలం ధర్మపురి మండలంలోనే 1049 ఎకరాల్లో పంట నష్టం జరిగి, ఇసుక మేటలు వేసిన భూమిని మళ్ళీ తిరిగి సాగుకు అనుకూలంగ చేసుకోవడానికి ఒక్కో రైతు 10 నుండి 15 వేల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని వివరించారు.. గత సంవత్సరం వరదల వల్ల నష్టపోయిన ఎంత మంది రైతులకు నష్టపరిహారం ఇప్పించారో, ఈ సంవత్సరం వరదల వల్ల నష్టపోయిన ఎంత మంది రైతుల వద్దకు అధికారులను పంపించి పంట నష్టం అంచనా వేయించారో రైతుల పట్ల ఎందుకింత నిర్లక్ష్యం వహిస్తున్నారో మంత్రి కొప్పుల ఈశ్వర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల పంట నష్టం విషయంలో ఇప్పటివరకు జిల్లా కలెక్టర్ తో వ్యవసాయ అధికారులతో ఒక రివ్యూ మీటింగ్ అయిన పెట్టలేదన్నారు. ధర్మపురి నియోజకవర్గంలోని పంట నష్టం గురించి ముఖ్యమంత్రిని కలిసి నష్టపరిహారం ఇప్పించాలన్న ఆలోచన రాక పోవడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులకు నష్టపరిహారంతో పాటుగా బోనస్, సబ్సిడీలు అందించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పంటను కొనుగోలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. మంత్రి హరీష్ రావు చేత 2017లో రోల్లవాగు ఆధునీకరణ పేరుతో పాలాభిషేకాలు చేసుకున్నారని, ఇప్పటివరకు రోల్లవాగు ఎందుకు పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. కాలేశ్వరం లింకు2 పేరుతో వెల్గటూర్ లో రెండు పంటలు పండే 700 ఎకరాల భూమిని రైతులను భయపెట్టి



బలవంతంగా లాక్కున్నారని ఆరోపించారు. వరదలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, ఎల్లంపల్లి ప్రాజెక్టు ముప్పు ప్రాంతాల్లో 115 కుటుంబాలను ఆదుకోవాలని, రోల్లవాగును పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఎల్.డి.ఎం నియోజకవర్గ ఇంచార్జి శ్రీకాంత్, నియోజ వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింహ రాజు ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ 2 అధ్యక్షులు ఎంపిటిసి సుధాకర్, ధర్మపురి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాందెని మొగిలి, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, జైన ఉప సర్పంచ్ శ్రీనివాస్, కస్తూరి శ్రీనివాస్, సీపతి సత్తెన్న,ఆశెట్టి శ్రీనివాస్, చిలుములలక్ష్మణ్,నర్సింహులు, భూమేష్,మధుకర్, గణేష్, పురుషోత్తం,దూడ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ చాలీసా భక్తబృందంచే పరమశివునికి పంచామృతాభిషేకం



జగిత్యాల జులై 29 (ప్రజామంటలు)

జగిత్యాల జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వీధి హరిహరాలయంలో గత ఐదు సంవత్సరాలుగా లోక కళ్యానార్థం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నారు. కాగా పురుషోత్తమ మాసంగా భావించి అధికమాసమును పురస్కరించుకొని శనివారం హనుమాన్ చాలీసా పారాయణ భక్త బృందం చే పరమ శివునికి, సీతారామచంద్ర స్వామికి, ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకము నిర్వహించారు. వైదిక క్రతువులను సభాపతి తిగుళ్ళ సూర్యనారాయణ శర్మ, నిర్వహణ బాధ్యులు సంఘనభట్ల నరేందర్ శర్మ, సిరిసిల్ల రాజేంద్ర శర్మ నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వహస్తాలతో పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయమంతా పండుగ వాతావరణం నెలకొంది. శివనామస్మరణతో ఆలయమంతా మారుమోగింది. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదము అందజేసి ఆశీర్వచనం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఇమ్రాన్ మృతి

కోరుట్ల టౌన్ జులై 29 (ప్రజామంటలు)

కోరుట్ల పట్టణం డీ–40 కేనాల్ వద్ద శుక్రవారం అర్ధ రాత్రి రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన అంబులెన్సు డ్రైవర్ ఇమ్రాన్ అనే వ్యక్తి మృతి చెందాడు.



వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణానికి చెందిన మొహాసిన్, అభిద్, షారు, వాజిద్ డ్రైవర్ ఇమ్రాన్ లు మేడిపల్లి మండలం పోరుమాల్ల గ్రామానికి ఆటోలో వెళుతుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొనడంతో ఆటో లో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఇమ్రాన్ పరిస్థితి విషయమించగా కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఇమ్రాన్ మృతి చెందాడు. మొహాసిన్ అభిద్,షారు, వాజిద్ జగిత్యాల ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. ఇమ్రాన్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కోరుట్ల ఎస్ఐ కిరణ్ కుమార్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## బొల్లం దాసు మృతి, నివాళులు అర్పించిన సిపిఎం



జనగామ జూలై 29 (ప్రజామంటలు)

జనగామ పట్టణంలోని ఏసి రెడ్డి నగర్ డబల్ బెడ్ రూమ్ కాలనీవాసి బొల్లం దాసు నిన్న అమరజీవి ఏసిరెడ్డి నరసింహారెడ్డి వర్ధంతి సభలో పాల్గొని శనివారం మరణించారు. వారి మరణం ఏసిరెడ్డి నగర్ అభివృద్ధికి అలాగే సిపిఎం ఉద్యమానికి తీరని లోటని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య సాంబరాజు యాదగిరి, రాపర్తి రాజు, సిపిఎం సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు చెంచు విజేందర్, సీనియర్ నాయకులు ఎండి దస్తగిరి, సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పాల్గొని నివాళులు అర్పించారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న జిల్లా జడ్జ్ నీలిమ

ధర్మపురి జూలై 29 (ప్రజామంటలు)

జగిత్యాల జిల్లా ప్రిన్సిపల్ జిల్లా జడ్జి నీలిమ కుటుంబ సమేతంగా శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ముందుగా దేవస్థానం సాంప్రదాయం ప్రకారం మేళతాళాలతో స్వాగతం పలికి పూజల



అనంతరం అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేష వస్త్రం ప్రసాదం ఇచ్చి న న్మా నిం చా రు. కార్యక్రమంలో దేవస్థానం రెనవేషన్ కమిటి సభ్యులు వేముల నరేష్, చుక్క రవి, గుంపుల రమేష్, ముఖ్య అర్చకులు రమణయ్య, అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్ సంపత్ కుమార్ రాజగోపాల్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నంభి నరసింహ మూర్తి, స్థానిక కోర్టు మెజిస్ట్రేట్ శ్యాంప్రసాద్, స్థానిక సిఐ రమణమూర్తి, స్థానిక ఎస్ఐ దత్తాత్రి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీరూ. 500 లకే గ్యాస్

### - రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యం
### - ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
### - ధరణి పోర్టల్ రద్దు మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి



భీమదేవరపల్లి జూలై 29 (ప్రజామంటలు)

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏక కాలంలో రూ. 2 లక్షల రుణ మాఫీ చేస్తామని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి హామీ ఇచ్చారు. "పల్లె పల్లెకు ప్రవీణన్న... గడప గడపకు కాంగ్రెస్" కార్యక్రమంలో భాగంగా శనివారం విశ్వనాథ కాలనీలో పర్యటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొా%. కాలనీ వాసుల కోసం తన తండ్రి కాశీ విశ్వనాథ రెడ్డి ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. రూ. 1 లక్ష రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని అన్నారు. రైతులకు ఇచ్చే అన్ని రకాల సబ్సిడీలను ప్రభుత్వం ఎత్తి వేసిందన్నారు. రైతుల సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు , బీడీ కార్మికులకు, కల్లుగీత కార్మికులకు, చేనేత కార్మికులకు రూ. 4000/– పింఛన్ ఇస్తామని అన్నారు. కర్ణాటక ప్రభుత్వం అమలు చేస్తున్న తరహాలో మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు. రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, సొంత స్థలంలో ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల సాయం చేస్తామని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని, అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, ధరణి పోర్టల్ ను రద్దు చేస్తామని అన్నారు. భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు ఎకరానికి రూ. 15 వేల సాయం, భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు రూ. 12 వేల సాయం అందిస్తామని ప్రవీణ్ రెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తీసుకువచ్చి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేరవేర్చిన సోనియా గాంధీ ఋణం తీర్చుకోవాలని కోరారు.

# ఆర్టీసీ సంస్థ రక్షణకై కార్మికుల సమస్యల పరిష్కారానికిపోరాటాలే ఏకైక మార్గం

### - రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి పిలుపు

జనగామ జూలై 29 (ప్రజామంటలు):

సంస్థ రక్షణకై ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై కార్మికులు ఐక్య పోరాటాలతోనే సాధ్యమని జనగామ జిల్లా సిపిఐ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సి. హెచ్. రాజారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జనగామ లోని గబ్బేట గోపాల్ రెడ్డి భవనములో సిపిఐ జనగామ జిల్లా సమితి ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఆర్టీసీ పరిరక్షణ కార్మికుల సమస్యల పరిష్కారం రౌండ్ టేబుల్ సమావేశానికి రాజారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... ఆర్టీసీని ప్రైవేట్ పరం చేయాలని కుట్ర జరుగుతుందని, అందులో భాగంగానే 35% ప్రైవేటు బస్సులను ప్రైవేటు యజమానులకు అనుమతి ఇచ్చారని, మంచి రోడ్లను వారికి ఇచ్చి దెబ్బతిన్న రోడ్లను ఆర్టీసీ దగ్గర ఉంచుకొని కార్మికులను తీవ్ర ఇబ్బందుల గురి చేస్తున్నారని రాజారెడ్డి అన్నారు. ప్రజలకు చేరువ కావలసినటువంటి ఆర్టీసీ బస్సులను అన్ని గ్రామాలకు పంపకపోవడమే కాకుండా 290 రూట్స్ కు బస్సులు బంద్ చేశారని, ఆర్టీసీకి ఇచ్చిన ఏ ఒక్క హామీని అది కార్మికుల సమస్యలు కానీ బస్సుల సమస్యలు గానీ పరిష్కరించకపోవడమే కాకుండా, ఆర్టీసీకి ఇవ్వవలసిన బకాయిలను ఈరోజు వరకు ఇవ్వకపోవడం, తుదకు కార్మికుల ప్రావిడెంట్ ఫండ్, సొసైటీ పండును కూడా వాడుకొని వాటిలో జమ చేయకపోవడం చూస్తుంటే ప్రభుత్వ పాలసీ చాలా స్పష్టంగానే అర్థమవుతుందని,ఆర్టీసీ దివాళీ తీయించి కార్మికులను బజారు పడేవేసే లక్ష్యంతో ఈ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని, ఈరోజు వరకు కార్మికులకు గుర్తింపు పొందిన యూనియన్ ఎన్నికలు జరపమని ఎన్నిసార్లు విన్నపించుకున్న పట్టించుకోకపోవడం ఆర్టీసీ వ్యతిరేక కార్మిక వ్యతిరేక చర్యలు పాలుపడ్డాన్ని కార్మికులు సంఘటితమై పోరాటం సిద్ధం కావాలని రాజారెడ్డి పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశములో ఆర్టీసీ పరిరక్షణ కొరకు కార్మికుల




సమస్యల పరిష్కారానికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ, వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు,రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపడుతూ మీ సమస్యల సాధన కోసం మా వంతు ప్రత్యక్ష తోడ్పాటున అందిస్తామని మాట్లాడిన ప్రముఖులు,సామాజిక కార్యకర్త అడ్వకేట్ సాదిక్ అలీ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిహెచ్ రాజమౌళి , డాక్టర్ లక్ష్మీనారాయణ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగాల ఉపేందర్ , జిల్లా కోఆర్డినేటర్ జేరి పోతుల కుమార్, బొట్ల మహేష్ గువ్వల రవి, బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి జేరిపోతుల కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగళపెల్లి జనార్దన్, సిపిఐ పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య, ఆర్టీసీ జనగామ డిపో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఏదునూరి శ్రీనివాస్, జురుసు శ్రీనివాస్, గుగులోత్ ప్రవీణ్ కుమార్, సత్యనారాయణ, ఎస్డబల్యూఎఫ్ నాయకులు ఎనగందుల సతీష్, గోల్కొండ నాగరాజు, కొంపెల్లి ఎల్లయ్య పాల్గొన్నారు.

## ధ్వంసమైన రోడ్లను తక్షణమే మరమ్మత్తు చేయాలి

### - జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్



రాయికల్ జులై 29 (ప్రజామంటలు)

గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ధ్వంసమైన రోడ్లను తక్షణమే మరమ్మత్తు చేయాలని జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అధికారులను ఆదేశించారు. మండలంలోని చర్ల కొండాపూర్ ఇటిక్యాల, మూటపెల్లి, కొత్త పెట్, ఒడ్డేర కాలనీ గ్రామాలలో దెబ్బతిన్న చెరువు కట్టలు, ఇండ్లు మరియు రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ.... నష్టం జరిగినా రోడ్లు మరియు చెరువు కట్టల విలువ అంచనా వేసి వెంటనే ప్రభుత్వనికి నివేదిక పంపాలని అధికారులను ఆదేశించారు.తెగిపోయిన చెరువులు గండి పడ్డ కల్వర్టులను వెంటనే తాత్కాలిక మరమ్మత్తులు చేయించాలని భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు చూడాలని అన్నారు. వర్షాకాలం సందర్భంగా ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా

పారిశుధ్య కార్యక్రమాలను విస్తృతం చేయాలని అన్నారు. వారి వెంట గ్రంధాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ మారంపెల్లి రాణి సాయి,

పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ సర్పంచ్ లు సమండ్ల లావణ్య వేణు, రాజేశం, తిరుపతి, నర్సయ్యా, చంద్ర శేఖర్ నాయకులు సురేందర్, అనిల్ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, రైతులు తదితరులున్నారు.

## కూల్చివేసిన దేవాలయాన్ని పునః నిర్మించండి - బీజేపీ



ధర్మపురి జూలై 29 (ప్రజామంటలు)

దక్షిణ కాశి గా పేరుపొందిన పవిత్రమైన పుణ్యక్షేత్రం ధర్మపురిలో అతి పురాతనమైన ప్రాచీనమైన నాగమ్మ వారి దేవాలయాన్ని అభివృద్ధి పేరుతో రోడ్డు వెడల్పులో భాగంగా గుడి నీ కూల్చివేయడం జరిగింది. అప్పటినుండి నేటి వరకు ఎలాంటి పునఃనిర్మాణం చేపట్టలేదు. రానున్న శ్రావణ మాసం లో వచ్చే నాగపంచమి కి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి పూజలు చేస్తారు కావున భక్తుల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని అలాగే దేవాలయం చుట్టూ ఎలాంటి రక్షణ లేకపోవడం చేత ఊరిలో తిరిగే మూగజీవుల వల్ల కొంత ఇబ్బంది అవుతుంది. కాబట్టి వెంటనే పునర్నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేవాలయ ఈవికు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బెజ్జరపు లవన్ కుమార్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు బండారి లక్ష్మణ్, వోబిసి మోర్చా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి భాకి రాజేష్, సీనియర్ నాయకులు కస్తూరి రాజన్న, పోగుల గుండన్న, బిజేవైఎం అధ్యక్షులు గాజు భాస్కర్, ప్రధాన కార్యదర్శి బాకీ అనిల్, కోశాధికారి అనందస్ నవీన్, కార్యదర్శి ఆసం సురేష్, కషెట్టి రాజేష్, లడ్డు హిందూ వాహిని పట్టణ అధ్యక్షుడు పోతు వెంకటేష్, పాత నాగరాజు తదితరుల పాల్గొన్నారు.

## "భాను" డి అస్తమయం కళాకారునికి కన్నీటి వీడ్కోలు

### - పాడె మోసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్



భీమదేవరపల్లి జూలై 29 (ప్రజామంటలు)

అమర గాయకుడు మాడుగుల భానుప్రసాద్ మరణం తీరని లోటు అని రాష్ట్ర సాంస్కృతిక సారథి, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. శుక్రవారం భాను ప్రసాద్ అంత్యక్రియలలో పాల్గొని, తెలంగాణ ఉద్యమకారులను ఆదుకుంటామని అన్నారు. భాను కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. భాను ఏ సమావేశం నిర్వహించిన మొదట ఆయనే ప్రజలను తన పాటల ద్వారా ఉత్తేజపరిచే వారని పేర్కొన్నారు. పి. చైర్మన్ సుధీర్ మాట్లాడుతూ%ొా%. మండలంలో పాట ఉన్నన్ని రోజులు భానుప్రసాద్ పేరు స్థిరస్థాయిగా, శాశ్వతంగా ఉంటుందని అన్నారు. తన ఆటపాటలతో తెలంగాణ ఉద్యమంలో గొప్ప పాత్ర పోషించిన భానుని తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువదన్నారు. భౌతికంగా మన మధ్య లేకున్నా పాట రూపంలో అందరి గుండెల్లో చిరకాలం మర్చిపోతారని అన్నారు. 5 లక్షల ఆర్థిక సహాయం: తెలంగాణ ఉద్యమ కళాకారుడు మాడుగుల భాను ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్. ఈ సందర్భంగా భాను ప్రసాద్ మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.

## బక్క ప్రవీణ్ కుమార్ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం



జనగామ జూలై 29 (ప్రజామంటలు):

100 సంవత్సరాల చరిత్ర కలిగిన జనగామ ప్రెస్టన్ ఇనిస్టిట్యూట్ కరస్పాండెంట్, ప్రముఖ సంఘ సేవకులు బక్క ప్రవీణ్ కుమార్ కు గౌరవ డాక్టరేట్ లభించింది. సమాజానికి ప్రవీణ్ చేస్తున్న సేవలకు గుర్తించిన హెూలీ స్పిరిట్ క్రిస్టియన్ (హెచ్.ఎస్.సి) యూనివర్సిటీ నాట అఫిలియటెడ్ విత్ (యూ.ఎస్.ఏ) కు సంబందించిన సంస్థ గౌరవ డాక్టరేట్ ను యూనివర్సిటీ ఫౌండర్ అండ్ డైరెక్టర్ బిషప్ డా. ఆనంద్ కుమార్ శనివారం హైద్రాబాద్ లో అఖిల భారత యువజన కార్యక్రమంలో బక్క ప్రవీణ్ కుమార్ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. బక్క ప్రవీణ్ కు గౌరవ డాక్టరేట్ రావడం జనగామ జిల్లా కేంద్రంలోని క్రైస్తవ సమాజం, విద్యార్థులు, మేధావులు, ఉపాధ్యాయులు హర్షం ప్రకటించారు.

## స్వయం ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### - యువత పనిలో నైపుణ్యాన్ని సాధించాలి
### - ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ వంగ గీతా రెడ్డి



రాయికల్ జూలై 29 (ప్రజామంటలు)

రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో జి.ఎం.ఆర్ వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్ సంయుక్తంగా నిరుద్యోగ యువతకు అందిస్తున్న ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, మహిళ కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని శనివారం ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ వంగ గీత రెడ్డి సందర్శించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ యువత కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చేందుకు ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణ అనంతరం ఉద్యోగ సహాయతను వినియోగించుకొని పనిలో నైపుణ్యాన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్లు నాగిరెడ్డి రఘు తి, శ్యామల, వర్ధిని, జి.ఎం.ఆర్. సిబ్బంది ప్రమోద్, నాగేంధర్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

### - సీఎం కేసీఆర్ కు పోస్ట్ కార్డు ఉద్యమం

### టీయూడబ్ల్యూజే జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డులు



**జనగామ జూలై 29 (ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలంగాణ ఉద్యమ సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షులు ఇర్రి మల్లారెడ్డి అన్నారు. శనివారం జనగామ జిల్లా టియుడబ్ల్యుజె శాఖ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ కు పోస్టు కార్డు ఉద్యమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఇర్రి మల్లారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిది ఏళ్లుగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కెటాయించడంలో నిర్లక్ష్యం వహించడం సరైనది కాదాన్నారు. గతంలో ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలుచెయ్యాలన్నారు. అలాగే జిల్లాలోని అన్ని మండలాలలోని జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని అన్నారు. జిల్లాలోని అన్ని మండలాలలో పనిచేస్తున్న అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. అంతే కాకుండా ప్రభుత్వం జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, రాష్ట్రంలోని అన్ని కార్పొరేటు వైద్యశాలలో హెల్త్ కార్డులు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలకు సంబంధించి హామీలు అమలు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయాలని అన్నారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచిన జర్నలిస్టులను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి పథకాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురిగెల బిక్షపతి యాదవ్,జిల్లా కోశాధికారి ఓరుగంటి సంతోష్ కుమార్, టెంజు జిల్లా అధ్యక్షులు కేమిడి ఉపేందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ హింగే మాధవ రావు,సీనియర్ నాయకులు పార్నంది వెంకటస్వామి, సందేన రమేష్, బండి శ్రీనివాస్ రెడ్డి,సద్దనపు భాస్కర్, ఉప్పలంచి నరేందర్, దండిగ భాస్కర్, ఏజాజ్, మంగ శంకర్, రాజు, సాగర్, శ్రీను నాయక్, సుప్రీమ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇషా ఫౌండేషన్ ఆటల పోటీలు

**జనగామ జూలై 29 (ప్రజామంటలు):** గ్రామీణ భారత స్ఫూర్తిని పునరుజ్జీవింప చేయడమే ప్రధాన లక్ష్యంగా దక్షిణ భారతదేశంలో మొదటిసారిగా ఇషా ఫౌండేషన్ ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఎంపిక చేసిన తొమ్మిది జిల్లాలలో ఒకటైన జనగామ జిల్లాలో 15 ఈషా గ్రామోత్సవములో భాగంగా ఈషా రెజువనేషన్ ట్రోఫీబి2023 ను నిర్వహిస్తున్నారు. మొదటి లెవెల్ పోటీలు (క్లస్టర్) ఆగస్టు 5, 6 తేదీలలో మండల స్థాయి పోటీలు వాలీబాల్ పురుషులకు, త్రో బాల్ స్త్రీలకు. జనగామ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్నారు. అలాగే సెప్టెంబర్ 9 వ తేదీన జిల్లాస్థాయి పోటీలు, ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 23వ తేదీన ఈషా యోగా కేంద్రం కోయంబత్తూరులో ముఖ్య అతిథులు సద్గురు జగ్గీ వాసుదేవ్ సమక్షంలో జరుగుతాయి. అలాగే మొదటి లెవెల్ బహుమతులుగా వాలీబాల్ మొదటి బహుమతి 9 వేల రూపాయలు, త్రో బాల్ మొదటి బహుమతిగా 5 వేల రూపాయలు, వీటితోపాటు రెండవ మూడవ నాలుగవ బహుమతులు నగదు రూపంలో ఉంటాయి. ఫైనల్లో వాలీబాల్ మొదటి బహుమతి ఐదు లక్షల రూపాయలు, త్రో బాల్ మొదటి బహుమతి రెండు లక్షల రూపాయలుగా ఉంటాయని, 200 కు పైగా బహుమతులు ఉంటాయని మొత్తం ప్రైజ్ మనీ 55 లక్షల రూపాయలకు పైగా ఉ ంటుందని తెలిపారు. నమోదు వివరాలకు: 7799881632, 9177455979 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చునని ఈషా ఫౌండేషన్ కార్యకర్తలు ఒక ప్రకటనలో తెలిపారు.

## అధైర్యం వద్దు ...అండగా ఉంటానన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**రాయికల్ జులై 29 (ప్రజామంటలు)** వర్షాల వల్ల ఇబ్బందిని ఎదుర్కొంటున్న వారిని అధైర్య పడవద్దని మీకు అండగా ఉంటానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బాధితులకు ధైర్యం చెప్పారు. భారీ వర్షాలకు రాయికల్ పట్టణంలోని పెద్ద చెరువు వద్ద గల అలగుళ్ల బ్రిడ్జి మరియు మత్తడి వద్ద డ్యామేజ్ కాగా తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. పలు వార్డులలో తిరుగుతూ సమస్యలను తెలుసుకుంటూ సమస్యలు పరిష్కరిస్తూ ప్రజలతో మాట్లాడారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మారంపల్లి రాణి, కౌన్సిలర్లు ఎలిగేటి లతిక అనిల్, మహేష్ గౌడ్, అన్వరి బేగం, సాయి కుమార్, మహేందర్, ఏఎంసి వైస్ చైర్మన్ బర్కం మల్లేష్ నాయకులు మోర రామ్మూర్తి, బాబా, చింటూ, సోహైల్ మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్, మరిపెల్లి శ్రీను, ఏనుగు మల్లారెడ్డి, గన్నే రాజారెడ్డి, సురేందర్ నాయక్, వైస్ ఎంపీపీ మహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని సన్మానించిన బీసీ సంఘం నేతలు



**జగిత్యాల జూలై 29 (ప్రజామంటలు)** చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు పెంచాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని ఈరోజు బీసీ సంఘం నేతలు ఆయన గృహంలో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి అనంతరం కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. జనాభా ప్రాతిపదికన రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీలను వివిధ పార్టీలు విస్మరిస్తున్నాయని, ఎప్పుడో 40 ఏళ్ల కింద ఇచ్చిన 25% రిజర్వేషన్ ఇంకా అదే కొనసాగిస్తూ బీసీలను సామాజికంగా, రాజకీయంగా, విద్య – ఉద్యోగ పరంగా వెనుకబాటుకు గురి చేస్తున్నారని ఈ సందర్భంగా బీసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వివిధ పార్టీల్లో బీసీ నాయకులుగా మంత్రులుగా చలామణి అవుతున్న బీసీ నాయకులు కనీసం రిజర్వేషన్లపై మాట్లాడకపోవడం తమ పార్టీలపై ఒత్తిడి తేకపోవడం దురదృష్టకరమని ఈ సందర్భంగా వారు వాపోయారు. సామాజిక అంశాలపై తనదైన శైలిలో స్పందించే ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బీసీ రిజర్వేషన్లపై మాట్లాడడంతోనైనా బీసీ నాయకులు ప్రజా ప్రతినిధులు స్పృహలోకి రావాలని, తమ పార్టీలు బీసీల రిజర్వేషన్లపై తమ వైఖరి తెలియజేసే విధంగా ఆ పార్టీలో పనిచేస్తున్న నాయకులు ఒత్తిడి తీసుకురావాలని ఈ సందర్భంగా బీసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి చింతల గంగాధర్, సహా కార్యనిర్వాహక కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు జీకూరీ శ్రీహరి, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జాజాల రమేష్, నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, జిల్లా కార్యదర్శి అనుమల్ల సంజయ్, సాప్రమాట్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మొహర్రం సంబరాలు





**గొల్లపల్లి జూలై 29 (ప్రజామంటలు)** గొల్లపల్లి మండల కేంద్రంలో శనివారం అంగరంగ వైభవంగా మొహర్రం సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. పులి వేషధారణలతో పలువురు సందడి చేశారు. పీరీలకు సంప్రదాయం బద్దంగా చిన్న పిల్లలు పెద్దపుల్ల విన్యాసాలతో పాటు కుడుకలు వేయడం, దట్టి కట్టడం హిందువులకు కూడా సంప్రదాయంగా మొక్కుబడిగా ఉండేది .ఇందులో భాగంగా పీర్లను ఇంటింటికి తీసుకెళ్లి దర్శనం చేయించారు. పీరిలు నెలకొల్పిన మసీదు వద్ద అగ్నిగుండం ఏర్పాటు చేశారు. అగ్నిగుండం చుట్టూ తిరుగుతూ ఆశన్న ఉషన్న ఎన్నియలో అంటూ పాటలు పాడుతూ చిందులు వేస్తూ పాత కాలాన్ని నేటి యువత మహిళలు పిల్లలకు పరిచయం చేస్తున్నారు. మొహర్రం పండుగ రోజున పీరీలను నిమజ్జనం చేసి మసీదులో నిలువ చేయనున్నారు. ప్రతి యేటా పీరీల ఉత్సవాలు జరుగుతాయని ఈ కార్యక్రమం నిర్వాహకులు మహ్మద్ హుస్సేన్, దస్తగిరి, ముత్యాలు పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని విమర్శించుకోవడం మానుకోవాలి



**జగిత్యాల జులై 29 (ప్రజామంటలు)** జిల్లా కేంద్రంలో శనివారం జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేశ్ గౌడ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఉన్నతవర్గానికి చెందిన వ్యక్తిగా భావింపబడినప్పటికీ, వారికి ఉన్నటువంటి రాజకీయ అనుభవం, సామాజిక దృక్పథంతో బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పనతోపాటు ముఖ్యంగా యువతకు వాసటగా నిలిచేవిధంగా బలహీన వర్గాల నిరుద్యోగులకు మరియు విద్యార్థులకు విద్య, ఉద్యోగాల్లో ప్రస్తుతం అమలు చేయబడుతున్న రిజర్వేషన్లు 25 శాతం నుండి మరింత ప్రోత్సాహకం కోసం 40 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పేర్కొనటం హర్షణీయం. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సైతం ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో బలహీన వర్గాలకు కనీసం రెండు సీట్లు కేటాయించబడేవిధంగా దాదాపు 40 సీట్లు కేటాయించాలని ఆలోచిస్తున్న తరుణంలో బలహీన వర్గాల వక్షాన నిలబడుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బోగ శ్రావణి కేవలం రాజకీయంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని విమర్శించడం దురదృష్టకరం. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాల్లో బలహీన వర్గాలకు ప్రాధాన్యత దక్కేందుకు రాజకీయాలకు అతీతంగా కృషి చేయాల్సిన తరుణంలో అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న జీవన్ రెడ్డిని సమర్థించవలసింది పోయి, విమర్శించడం మానుకోవాలని బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం వెంకటేశ్ గౌడ్ హితవు పలికారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముంజా రఘువీర్, బీసీ సెల్ జిల్లా నాయకులు పోతునాక మహేశ్, పోతుగంటి శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి పట్టుబడ్డ, ట్రాఫిక్ నియమాలు పాటించనివారికి కౌన్సిలింగ్ రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

**జగిత్యాల జులై 29 (ప్రజామంటలు)** రోడ్డు ప్రమాదాల నివారణనే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈరోజు స్థానిక ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో మద్యం సేవించి వాహనాలు నడిపి, ట్రాఫిక్ నియమాలు పాటించని 25 మందికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.... మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న క్రమంలో ఎస్పీ ఆదేశాల మేరకు క్రమం తప్పకుండా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తూ, ట్రాఫిక్ నియమాలు పాటించని వారికి చలనాలు విధించడంతో పాటు కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కల్పించడంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై కౌన్సిలింగ్ నిర్వహించి రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎవరైనా సరే మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఓవర్ స్పీడ్/ హెల్మెట్




లేకుండా వాహనాలు నడపడం/ రాంగ్ సైడ్ డ్రైవింగ్/సెల్ ఫోన్ డ్రైవింగ్/ మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగిన ప్రమాదాల గురించి ఆడియో, వీడియో ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం ప్రమాదాల బారిన పడకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలనీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్.ఐ రాంచంద్రం, ఆర్ఎస్ఐ కృష్ణ, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.




రఘునాథపల్లి సిఐ గా బాధ్యతలు స్వీకరించిన ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసిన జనగామ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మంద రమేష్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు చాగల్ సర్పంచ్ పోగుల సారంగపాణి, కబడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మైనార్టీ సెల్ జిల్లా నాయకులు మహమ్మద్ యాకూబ్, బిఆర్ఎస్ మండల నాయకులు రాజు నాయక్



**మాజీ సైనికుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కల్నల్ మాచర్ల బిక్షపతి ని మర్యాదపూర్వకంగా కలిసిన జనగామ జిల్లా బీఎస్పీ ప్రధాన కార్యదర్శి కొయ్యడ రవి**

## డివైఎస్ఓ గా నియమితులైన డా. రవికుమార్ కు ఆత్మీయ సన్మానం



**జగిత్యాల జూలై 29 (ప్రజామంటలు)** జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాస్కెట్ బాల్ సీనియర్ క్రీడాకారుడు డా. రవికుమార్ డివైఎస్ఓ (ఎఫ్ఎసి) గా నియమితులైన సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.... సీనియర్ క్రీడాకారుడు డివైఎస్ఓ (ఎఫ్ఎసి) గా నియమితుడు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, విశ్వప్రసాద్, నిరంజన్ కుమార్, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారిణులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## దుర్గానగర్ కాలనీ నుండి బతుకమ్మ కుంటకు వెళ్ళే దారి తెరవండి



**జనగామ జూలై 29 (ప్రజామంటలు)** జనగామ పట్టణంలోని బతుకమ్మ కుంట దరిదాపుల్లో ఉన్న దుర్గా నగర్ కాలనీ నుండి బతుకమ్మ కుంటకు వెళ్లె దారిని ఎండోమెంట్ అధికారులు మూసివేయడం పట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. గత 25 సంవత్సరాల నుండి ఆ దారి గుండా నగర వాసులు బతుకమ్మ కుంట వెళ్లుతున్నారు. ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలు, మహిళలు బతుకమ్మను ఆడుకోవడానికి ఈ మార్గం గుండా వెళ్లుతున్నారు. అలాగే ప్రతినిత్యం ఉదయం నగర ప్రజలు మార్నింగ్ వాకింగ్ కు వెళుతుంటారు. ఈ దారిని ఏకపక్షంగా ఎవరి ప్రోద్బలంతో దేవాదాయశాఖలు మూసివేశారో చెప్పాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులు స్పందించి ఈ దారిని తిరిగి తెరవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## దండేపల్లిలో నీట మునిగిన ఎస్టి కాలనీని పరిశీలించిన జెఎస్ఆర్



**ఎల్కతుర్తి జులై 29 (ప్రజామంటలు)** హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం దండేపల్లె గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన ఎస్టి (ఎరుకల) కాలనీని సందర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి (జెఎస్ఆర్). ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామం లోని ఎస్టి, (ఎరుకల) కాలని మునిగి పోవడం, నీరు ఎక్కువ రావడం వల్ల తీవ్ర భయాందోళనకు గురయ్యారని, నాలుగు రోజులుగా కాలని వాసులు స్కూల్ లో తలదాచుకున్నారని, వీళ్ళ పరిస్థితి చూస్తే దయనీయంగా వుందని అన్నారు. వీరికి గ్రామములో ప్రభుత్వ భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ దత్తత గ్రామం అయిన దండేపల్లి లోనే ఈ పరిస్థితి వుంటే మిగిలిన గ్రామాల పరిస్థితి అర్థం చేసుకోవచ్చని అన్నారు. వెంటనే ప్రభుత్వం వీరిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామంలో ఇటీవల మరణించిన మాచర్ల నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి జె ఎస్ ఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి, జనాగాని కిష్టయ్య, వంగ రవి, శంకర్, తిరుపతి, శంకర్, రమేష్, మల్లయ్య, వెంకటేష్, శ్రీనివాస్, బిక్షపతి, రాజు, గణేష్, రాజయ్య బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా జనగామ మండలం చౌడరం గ్రామం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పంపిణీ చేసే కోడిగుడ్లను 2వ అంగన్వాడీ టీచర్ వాటిని పంపిణీ చేయకుండా ఇంటికి తీసుకువెళు తుండగా చూసిన గ్రామస్తులు ఆమెను ప్రశ్నించగా గుడ్ల సంచి వదిలి వెళ్ళిపోయింది.

# ప్రజా సమస్యలపై బిజెపి మేధోమథనం చేయాలి..!

కర్ణాటక ఓటమి తర్వాత బీజేపీలో ఆత్మవిమర్శ వస్తుందని..ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారని..ప్రజలకు మేలు జరుగుతుందని అంతా భావించారు. కానీ అలాంటి సూచనలు లేదా ఆనవాళ్లు ఎక్కడా కానరావడం లేదు. రానున్న కొన్ని నెలల్లో జరగబోయే పలు రాష్ట్రాల ఎన్నికలు, వచ్చే ఏడు జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి బిజెపి మేధోమథనం చేయబోతోంది. అయితే ఈ మేథోమధనంలో కేవలం ఎన్నికల్లో గెలవడమనే రాజకీయ జూదానికి సంబంధించి మాత్రమే చర్చ జరుగు తందని వేరుగా చెప్పనక్కర్లేదు. తెలంగాణ, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్‌లో గెలవడం మాత్రమే వారి టార్గెట్. అందుకు మాత్రమే వ్యూహాలు పన్నుతారు. కానీ మంచి చేసి ప్రజల మనసలు గెల్చుకోవడం ద్వారా ఎన్నికల్లో గెలవాలన్న భావన లేదా ఆలోచన ఎక్కడా కానరావడం లేదు. ధరలు తగ్గించడం, ముఖ్యంగా గ్యాస్, పెట్రో ధరలు తగ్గించడం, నిత్యావసరాల ధరలు తగ్గించడం, జిఎస్టీ భారాలపై కోతలు పెట్టడం, బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గించడం, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన చేయడం వంటి విషయాల్లో ఆలోచన చేయడం వంటివి బిజెపి నేతల ఎజెండాలో లేకుండా పోయాయి. ఇలా ఎంతకాలం చేసినా ఇక ప్రజలు నమ్మని పరిస్థితి ఒకటి వస్తుందని బిజెపి అగ్ర నాయకత్వం గుర్తించడం లేదు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు కాకుండా ఎలాంటి చర్చలు చేసినా,మేధోమధనం చేసినా ప్రజలు పట్టించుకోరని కర్నాటక ఫలితాలు రుజువు చేశాయి. అయినా బిజెపి అగ్రనాయకులుగా ఉన్న మోడీ, అమిత్ షా లు ఈ పరిణామాలను గుర్తించడం లేదు. అన్ని పార్టీలకన్నా తాము భిన్నమని చెప్పుకుంటున్న బిజెపి ప్రజల కోణంలో పాలన చేయడం మానేసి ..అధికారం నిలుపుకోవడం ఎలా అన్న దానిపై కసరత్తులు చేస్తున్నది. దీనినే నేలవిడిచి సాము చేయడం అంటారు. ఇలా ఎంతకాలం చేసినా ఇక బిజెపిని నమ్మరు. రానున్న ఎన్నికల్లో బిజెపి క్లీన్ స్వీప్ చేయాలంటే ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ చేయాలి. ప్రజలకు నమ్మకం కలిగించాలి. వీటిపైనే మేథోమధనం చేయాలి. నిజానికి ఇప్పటికే బిజెపి అంటే నమ్మదగిన పార్టీ కాదన్న భావనలో ప్రజలు ఉన్నారు. కర్నాటకలో ఓటమి తరవాత ఇద్దరు అగ్రనేతలు అయిన మోడీ, షా లు సైలెంట్ అయ్యారు. రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికలపై ఇప్పుడు మళ్లీ ఫోకస్ పెట్టబోతున్నారు. మరీ ముఖ్యంగా తెలంగాణపై దృష్టి సారిస్తున్నారు. అయితే దృష్టి అంటే కేవలం అధికార బిఆర్ఎస్‌ను, కెసిఆర్‌ను, ఎపిలో అయితే వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. ఇటు కర్ణాటక గెలుపును కాంగ్రెస్ క్యాష్ చేసుకుంటోంది. తెలంగాణలో పక్కాగా గెలుస్తామని హస్తం నేతలు ధీమాగా ఉన్నారు. ఈ విషయాన్ని జనంలోకి గట్టిగానే తీసుకెళు తున్నారు. పరిస్థితులు, పరిణామాలు కూడా మెల్లగా వారికి అనుకూలంగా మారుతున్నాయి. ఇలాంటి సమయంలో బీజేపీ అగ్ర నాయకత్వం స్పీడ్ పెంచాలి. రాష్ట్ర నాయకత్వం కూడా దీన్ని ఆశించింది. కానీ, ఇప్పటిదాకా అలాంటి సంకేతాలేవీ కనిపిం చడం లేదు. ఓవైపు ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. అందుకే మరోమారు అగ్ర నేతలు వరుస పర్యటనల షెడ్యూలు పెట్టుకున్నారని అంటున్నారు. మోడీ 9 ఏండ్ల పాలనలో చేసిన అభివృద్ధిని వివరించేందుకు 'మహాజన్ సంపర్క్ యాత్ర'లను ఎన్నికల శంఖారావ సభలుగా మార్చుకొనేందుకు బిజెపి రెడీ అవుతోంది. ఈ నెలలో నిర్వహించే సభల్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొంటారని సమాచారం.ఖమ్మంలో 15న జరిగే బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించనున్నారు. అలాగే 25న నాగర్‌కర్నూలులో జరిగే బహిరంగ సభలో జేపీ నడ్డా పాల్గొననున్నారు. ప్రధాని మోడీ కూడా తెలంగా ణకు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతానికైతే షా, నడ్డా టూర్లు ఖరారు అయ్యాయి. మోడీ పర్యటనపైనా త్వరలో స్పష్టత రానుంది. ఇలా వరుసబెట్టి అగ్ర నేతలు వస్తుండడంతో కమలం క్యాడర్ లో జోష్ రావచ్చేమో కానీ..ప్రజల్లో మాత్రం ఆసక్తి రాదు. కర్ణాటకలో జరిగిన దెబ్బను గుర్తించడం లేదు. దానిని కర్నాటకలోనే వదిలేశారని అర్థం అవుతోంది. కేవలం తిట్ల దండకంతో బీఆర్ఎస్‌ను మూడోసారి గెలవనివ్వమని బీజేపీ శపథం చేసింది. గులాబీ పార్టీకి ప్రత్యామ్నాయం తామే అని ప్రచారం చేసుకుంటోంది. కాంగ్రెస్ లెక్కలోకే లేదని తేల్చేసింది. వచ్చే ఎన్నికల్లో కాషాయ జెండా రెపరెపలాడి స్తామని ధీమాగా చెబుతూ వచ్చింది. కానీ, కర్ణాటక ఎన్నికల తర్వాత సీన్ మారిపోయింది. బీజేపీ ఆశించిన స్థాయిలో పరిస్థితులు కనిపించడం లేదన్నది నూటికినూరు శాతం నిజం. బీజేపీలో కేసీఆర్ కోవర్టులు ఉన్నారని సొంత పార్టీ నేతలే ఆరోపిస్తున్నారు.ఇక మరో ముఖ్య విషయమేమంటే,కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీలో చేరికలు తగ్గిపోయాయి. ఎవరు కూడా బిజెపిలో చేరేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

## నవ్వ ఆలోచన...



ఒకరోజు అడవిలో కాకికి మాంసపు ముక్క దొరికింది. చెట్టుకొమ్మ న కూచొని దాన్ని తింటూఉండగా ఆ దారిన వెళ్తున్న నక్క కాకిని చూసింది. వెంటనే నక్కకు తనపూర్వీకులకు జరిగిన సంఘటన గుర్తుకువచ్చింది.(పూర్వపు కాకినక్క కథ) కాకులకు తెలివిఉండదు నా జిత్తుమారితనంతో మా పూర్వీకుల మాదిరిగానే నేనుకూడా ఈ కాకిదగ్గరి మాంసపు ముక్కను చేజిక్కించుకుంటాను అనుకుంది. వెంటనే కాకిఉన్న చెట్టుకింద ఆగి కాకితో ఇలా సంభాషించింది.

"కాకి బావ! కాకి బావ! నీ స్వరం మధురంగా ఉంటుంది నాకొక్క సారి వినాలని ఉంది ఒకపాట పాడవా!" అని అడిగింది.(కాకి పాటపాడితే నోటిలోని మాంసపు ముక్క జారిపడుతందన్న దురాలోచనతో) అప్పుడు కాకి(ఇంకా ఉన్నతంగా ఆలోచించి) "నక్క బావ! నక్కబావ! నీ మాటెందుకు కాదనాలి. అలాగే పాడుతాను " అని అన్నది. నోటిలోని మాంసపు ముక్క కాలివేళ్ళ సందుల్లో ఇరికించి "కావు! కావు! " మని అరిచింది, కాకి. నక్క ఉపాయం ఫలించక పోవడంతో నక్క ఇలా అంది. "కాకి బావ! నువ్వు డాన్స్ కూడా బాగా చేస్తావు,ఒకసారి డాన్స్ చేయవా" అని అడిగింది. అప్పుడు కాకి మాంసపు ముక్కను నోట్లో పెట్టుకొని ఒక కాలితో కొమ్మను పట్టుకొని చిందులు వేసింది. మళ్లీ నక్క ఉపాయం విఫలమవడంతో నక్క ఇలా అన్నది. "కాకి బావ! నువ్వు పాట పాడుకుంటా డాన్స్ చేయవా చూడాలని ఉంది " అన్నది. అప్పుడు కాకి ఇంకా తెలివిగా ఆలోచించి మాంసపు ముక్కను చెట్టు కొమ్మన దాచి నోటితో కావు!కావు!మని అరుస్తూ ఒక్కకాలితో డాన్స్ చేసి నక్కను చిత్తుచేసింది. నక్క జిత్తుమారితనం పనిచేయకపోవడంతో నక్క వెనుదిరిగి వెళ్లిపోయింది. తెలివి ఏ ఒక్కరి సొత్తు కాదని నక్క తెలుసుకుంది.

**అయిత అనిత - జగిత్యాల**

## అస్థికలు భద్రపరిచేందుకు అందమైన భవనం...



కొన్ని గొప్ప గొప్ప ఆలోచనలు రావడానికి వైరల్ అయ్యే తలంపులు పుట్టడానికి కారణమయ్యే సంఘటనలు చాలా విచిత్రంగా ఉంటాయి. వాటిలో కొన్ని హార్ట్ ని టచ్ చేసేలా ఉంటాయనడంలో సందేహం ఉండకపోవచ్చు. ఇందులో భాగంగా తాజాగా హాంకాంగ్ లోని మార్గరెట్ అనే మహిళకు వచ్చిన కష్టం.. అందుకు ఆమెకు వచ్చిన ఒక ఆలోచన ఈ రోజు ఒక కీలకమైన విషయంగా మారింది. వివరాల్లోకి వెళ్తే... హాంకాంగ్ నగరంలో మార్గరేట్ అనే మహిళ తన భర్తతో నివసిస్తుంది. ఈ సమయంలో 2007లో ఆమె భర్త మరించారు. దీంతో ఆమె తన భర్త పేరున ఒక స్మృతి చిహ్నం ఏర్పాటు చేయాలని భావించింది. అయితే అందుకు ఆమెకు స్థలం దొరకలేదట. దీంతో ఇలాంటి కష్టం ఎవరికీ రాకూడదని భావించిన మార్గరేట్... అస్థికల భవనాన్ని నిర్మించాలని భావించారట. అవును... అలా అస్థికల భవనాన్ని నిర్మించాలని ఆలోచించిన మార్గరేట్ దీనికోసం హాంకాంగ్ వంటి ఖరీదైన ప్రాంతంలో 12 అంతస్తుల అందమైన భవనాన్ని ఈ మధ్య నిర్మించారు. ఎంతో అందమైన ఈ భవనాన్ని మరణించిన వారి అస్థికలను భద్రపరచడం కోసం నిర్మించారు. దీనికి "షాన్ సమ్" టవర్ అని నామకరణం చేశారు. షాన్ సమ్ అంటే చైనా భాషలో దయా హృదయం అని అర్థం. ఇక ఈ భవనంలో అస్థికలు భద్రపరచాలంటే పెద్ద కండిషన్స్ తో పాటు ఖర్చు కూడా ఎక్కువగానే ఉందని తెలుస్తుంది. అవును... ఈ భవనంలో అస్థికలను భద్రపరచాలంటే సుమారు 76000 డాలర్లు (రూ.63 లక్షలు) చెల్లించాలట. అది కూడా పది సంవత్సరాల కోసమే. ఆ తర్వాత ఈ లీజి రద్దయిపోతుంది. అయితే ఇందులో ఒక ఫ్యామిలీ ప్యాకేజ్ కూడా ఉందటండోయ్. అదెలాగంటే... ఒక కుటుంబంలో ఎనిమిది మంది అస్తికలను భద్రపరచుకుంటే కేవలం 440000 డాలర్లు (రూ.3.64 కోట్లు) చెల్లిస్తే సరిపోతుంది.

## తెలంగాణ ఏర్పాటు...
# కాంగ్రెస్ భాగస్వామ్యం

### జూలై 30... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఏఐసీసీ అమోద దినం



1956లో భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్విభజన జరిగిన అనంతరం కొన్నాళ్ళకే మళ్ళీ వేర్పాటు ఉద్యమాలు తలెత్తాయి. 1969లో మర్రి చెన్నారెడ్డి నేతృత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఉధృత రూపం దాల్చింది. అప్పుడు ప్రత్యేక తెలంగాణ నేపథ్యంలో ఏర్పడిన తెలంగాణ ప్రజా సమితి పార్టీ 1971లో 11 లోకసభ స్థానలలో విజయం సాధించింది. ఇందిరా గాంధీ వ్యూహాత్మక చర్యల ఫలితంగా స్వార్థ రాజకీయ ప్రయోజనాల క్రమంలో తెలంగాణ ప్రజా సమితి కాంగ్రెస్ లో విలీనం అయింది. అలా విద్యార్థుల భాగస్వామ్యంతో ఉధృతంగా లేచిన తెలంగాణ ఉద్యమం నీరు కారి పోయింది.

తర్వాత 2001, ఏప్రిల్ 27న కె.చంద్రశేఖర్ రావు ప్రత్యేక తెలంగాణ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేశారు. 2009 నవంబర్ 29న ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ మొదలు పెట్టిన ఆమరణ దీక్ష మలి దశ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిలిచి, ఢిల్లీ పాలకుల చేత రాష్ట్ర ఏర్పాటు ప్రకటనకు మూలమైన నేపథ్యం, నివేదిక కూడా ఇచ్చాయి.

స్వరాష్ట్రం కోసం 2009 డిసెంబరు 3వ తేదీన ప్రాణ త్యాగం చేసిన తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి. ప్రొఫెసర్ కోదండ రాం ఆధ్వర్యంలో ఏర్పడిన తెలంగాణ రాజకీయ ఐక్యకార్యాచరణ సమితి ఆధ్వర్యంలో వివిధ రూపాల ఉద్యమాలను రూపొందించారు, సకల జనుల సమ్మె, మిలియన్ మార్చి వీటిలో చెప్పుకోదగినవి. చివరికి కేసీఆర్ దీక్ష ప్రారంభించిన 12 రోజులకు.. సరిగ్గా డిసెంబర్ 9.. 2009న కేంద్రం దిగి వచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రారంభమైందని అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయంపై సీమాంధ్ర ప్రాంతంలో నిరసనలు మిన్నంటి సమైక్యాంధ్ర ఉద్యమము ఏర్పాటుకు పరిస్థితులు దారితీసాయి.

2011 నుంచి తెలంగాణ ఉద్యమ నాయకత్వం "ఐక్య కార్యాచరణ సమితి" ద్వారా వివిధ రూపాలలో విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు చురుకుగా పాల్గొన్నారు. 2010లో తెలంగాణ అంశంపై శ్రీకృష్ణ కమిటిని నియమించగా ఆ కమిటి 6 ప్రతిపాదనలు చేసింది. తెలంగాణ అంతటా ఉద్యోగులు, కార్మికులు 2011లో 42 రోజుల సమ్మె చేశారు. 2013, జూలై 30న ప్రత్యేక తెలంగాణకై కాంగ్రెస్ వర్కింగ్ కమిటి తీర్మానం చేసింది.

యూపీఏ భేటీలో చైర్‌పర్సన్ సోనియా గాంధీ, ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు దిగ్విజయ్‌సింగ్, గులాంనబీ ఆజాద్, ఎన్సీపీ అధ్యక్షుడు శరద్‌పవార్, ఆర్ఎల్డీ నేత అజిత్‌సింగ్, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరుక్ అబ్దుల్లా, ముస్లిం లీగ్ నేత ఇ. అహ్మద్ తదితరులు కాంగ్రెస్ తీర్మానానికి మద్దతు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన డిమాండ్ సుమారు 60 ఏళ్లుగా కొనసాగుతున్న అంశాన్ని సమావేశంలో ప్రస్తావిస్తూ, హైదరాబాద్ రాజధానిగా పది జిల్లాలతో కూడిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. సీడబ్ల్యూసీ నిర్ణయాని కనుగుణంగా తెలంగాణ బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది.

తెలంగాణను పది జిల్లాలతో హైదరాబాద్‌తో కూడిన రాష్ట్రాన్నే ఏర్పాటు చేస్తామని, పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని, ఈలోగా సీమాంధ్రలో ఎక్కడ అనుకూలంగా ఉంటుందో చూసి అక్కడే నూతన రాజధానిని ఏర్పాటు చేస్తామని, ఇందుకోసం అవసరమైన అన్ని చర్యలను కేంద్రం తీసుకుంటుందన్నారు. సమస్యలు పరిష్కరించు కునేందుకు గాను క్యాబినెట్ సబ్ కమిటీ కూలంకషంగా చర్చించి విధి విధానాలు ఏర్పాటు చేస్తుందని తీర్మానించారు. యూపీఏ, సిడబ్ల్యూసిల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన ప్రతిని కేంద్రానికి పంపిస్తామని, కేబినెట్ కమిటీ రూపొందించిన అంశాలను న్యాయశాఖకు పంపిస్తారని, ఆ తర్వాత బిల్లు రూపొందు తుందని, ఆ బిల్లును క్యాబినెట్ ఆమోదించి రాష్ట్రపతికి పంపిస్తామని పేర్కొన్నారు. 2013 జూలై 31 న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ పార్టీ ప్రకటించడంతో, సమైక్యాంధ్ర ఉద్యమం మరల రగిలింది. నాటి కాంగ్రెస్ ఎంపీలు ఎంపీలు గుత్తా సుఖేందంరెడ్డి, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, రాజయ్య, డాక్టర్ వివేక్ తదితరులు, పాలమెంటు సమావేశాల్లో సోనియా గాంధీ సమక్షంలోనే తీవ్ర ఆందోళనలు చేశారు.

2013 అక్టోబరు 3న కేంద్ర మంత్రి మండలి ఆమోదించింది. 2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభ ఆమోదం లభించింది. ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందింది. 2014 మార్చి 1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదం లభించింది. 2014 జూన్ 2 న తెలంగాణ దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించింది. కేసిఆర్ నేతృత్వంలోని తెరాస తొలి మలి ప్రభుత్వాలు ఏర్పాటు చేసి పరిపాలన కొనసాగిస్తున్నది.



రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

# ప్రజల నడ్డివిరిచేలా భారాలు మోపడం తగదు

అమరావతి, : ఎపిలో ప్రజలపై నడ్డివిరిచే భారాలు పడ్డాయి. కేంద్రం ధరలు పెంచుతు న్నప్పటికీ వైఎస్సార్‌సిపి నుండి ప్రతిఘటన కూడా కానరావడంలేదని సిపిఎం మండిపడింది. కేంద్రం పాపాల్ని కూడా తమ ఖాతాలోనే వేసుకుంటున్న తీరు కనిపిస్తోందని సిపిఎం కార్యదర్శి వి.శ్రీనివాసరావు మండిపడ్డారు. వీటిపై కేంద్రంతో ఎలా ముందుకు వెళతారో చెప్పలేక పోయారని అన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు అయినప్పటికీ కేంద్రం నుండి రావాల్సిన సహాయం అందడంలేదు. నిర్వాసితులైన పేద ఆదివాసీలంతా అటూ అభివృద్ధికి, ఇటు సంక్షేమానికి నోచుకోక త్రిశంకు స్వర్గంలో ఉన్నారు. 2021 డిసెంబర్ నాటికే పూర్తవుతుందనుకున్న పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో తెలియని దుస్థితికి చేరుకున్న ది. పోలవరం పోరుకేక ద్వారా తాము సమస్యలను బయటపెట్టామని అన్నారు.

వారు ఎదుర్కొంటున్న సమస్యలపై చిత్తశుద్దితో పనిచేయాలని అన్నారు. వైఎస్సార్‌సిపి అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులు ప్రకటించడంతో అమరావతి అభివృద్ధి కుంటుప డిందన్నారు. గత ప్రభుత్వం ఆచరణ సాధ్యం కాని మాస్టర్ ప్లాన్‌తో ఒక తప్పు చేస్తే ఈ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అభిమతానికి విరుద్ధంగా అసలు రాజధానినే మార్చేసిందని అన్నారు.

.రాజధాని అభివృద్ధికి కేంద్రం నుండి నిధులు ఇవ్వలేదు. వాటి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నమూ చేయలేదు. ఆంధ్రుల ఆత్మగౌరవ చిహ్నంగా ఉన్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రం దుర్మార్గంగా ప్రయివేటుపరం చేస్తుంటే నిలువరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి గట్టి ప్రయత్నం జరగలేదు. కార్మికులు జీవన్మరణ పోరాటం చేస్తుంటే ఉత్తుత్తిగా తమ వ్యతిరేకతను ప్రకటించి కూర్చుంది. ఇప్పటికైనా వైఎస్సార్‌సిపి చొరవ తీసుకొని అన్ని పక్షాలను కలుపుకొని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రయివేటీకరణను నిలువరించాలి.

తన చిత్త శుద్ధిని నిరూపించుకోవాలి. విభజన హామీల్లో భాగంగా ఉన్న కడప ఉక్కు ఫ్యాక్టరీ, రామాయపట్నం పోర్టు నిర్మాణంలో ఎలాంటి పురోగతి లేదు. కేంద్రీయ విద్యాలయాలకు నిధులూ రావడం లేదు. రాష్ట్ర హక్కుల్ని కేవలం కాగితాలకే పరిమితం చేయడం ఎలా చూడాలని అన్నారు. కేంద్రం నుండి పోరాడి నిధులు రాబట్టుకోకపోగా ఆ లోటును పూడ్చుకోవడానికి ప్రజలపై అదనపు భారాలు మోపుతున్నది. ఇవన్నీ చర్చించి ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఆర్థిక సంక్షోభానికి తోడు రాష్ట్ర ఖజానా నింపుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం శాఖలవారీ పిండుతోందని అన్నారు. దుల్హన్ వంటి పథకాలను నిధులు లేక నిలిపివేసింది. అమ్మ ఒడికి కోతలు పెట్టింది. జగనన్న కాలనీలకు నిధులు లేక నత్తనడక నడుస్తున్నాయి.

ప్రభుత్వ షరతులతో లబ్దిదారులు స్థలం వదులుకోలేక ఇళ్ళు కట్టుకోలేక సతమతమవుతున్నారని అన్నారు. సులభతర వ్యాపారం పేరుతో బడా కార్పొరేట్ కంపెనీలకు పెద్ద పీట వేస్తున్నది. రైతులు, కూలీలు, వృత్తిదారులు, వ్యాపారులు, ఆఖరికి చిన్న కాంట్రాక్టర్లు, పారిశ్రామికవేత్తలు కూడా భారాలను భరించలేక తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. కౌలురైతులకు ఏ భరోసా లేదు. జగన్ ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం కౌలురైతులకు శాపంగా మారిందన్నారు. ప్రతిపక్షంలో వుండగా పౌరహక్కుల గురించి గావుకేకలు పెట్టిన జగన్ నేడు వాటినే హరిస్తున్నారు. దళితులు, మహిళలపై అత్యాచారాలు, దాడులు దారుణంగా పెరిగాయి. కనీసం ప్రజలు చెప్పేది వినేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా లేదు. ప్రజల్ని కలుసుకోవడం, ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించడం ఏ కోశానా లేకుండా పోయిందని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు బాధ్యత వహించాలన్న కనీస ప్రజాస్వామ్య సూత్రానికి చెల్లు చీటీ ఇచ్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ షరతులకు తలొగ్గి వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించడం, విద్యుత్, బస్సు ఛార్జీలు పెంచడం, పట్టణాల్లో చెత్తపన్ను వేయడం, నూతన విద్యావిధానం పేరుతో పాఠశాలల విలీనం, స్కూళ్ళ ఎత్తివేత, ఇసుక, మద్యం మాఫియాలు వంటి అనేక సమస్యలు ప్రజల్ని పీడిస్తున్నాయని అన్నారు. ఈ ప్లీనరీ జరుగుతుండగానే రైతుల, తల్లిదండ్రుల ఆందోళనలు సాగుతున్నాయి. ప్రజల మనోభావాలను గుర్తించయినా ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలుపై కేంద్రీకరించడం మంచిదని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తున్న బిజెపితో అంటకాగడం సరికాదన్నారు. నిధుల వేటలో ప్రజలపై అదనపు భారాలు మోపడం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనపై ప్రజల్లో అసంతృప్తిని, వ్యతిరేకతను పెంచుతున్నాయి. సంక్షేమ కార్యక్రమాలే తమను గట్టెక్కిస్తాయన్న భ్రమలతో వైసిపి ఉందని కానీప్రజలు మంచీచెడు ఆలోచిస్తారని గుర్తించాలని సిపిఎం నేత అన్నారు.

## పీరీలను దర్శించుకున్న కాంగ్రెస్ అధ్యక్షులు



ధర్మపురి జూలై 28 (ప్రజామంటలు)

మొహర్రం పండుగ సందర్భంగా శనివారం ధర్మపురి మండలం జైన గ్రామంలోని మసీదులో పిరీలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఎల్.డి.ఎం నియోజకవర్గ ఇంచార్జి శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ 2 అధ్యక్షులు ఎంపిటిసి సుధాకర్, ధర్మపురి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాందెని మొగిలి, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, జైన ఉప సర్పంచ్ శ్రీనివాస్, కస్తూరి శ్రీనివాస్, ఆశెట్టీ శ్రీనివాస్, భూమేష్, మధుకర్, గణేష్, దూడ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



వెల్గటూర్ జూలై 29 (ప్రజామంటలు)

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులు కుమ్మరి మహేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ సెక్రటరీ మేకల అరుణ్, ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం నుండి బిజెపి పార్టీ సీనియర్ నాయకులు తోట్ల మల్లయ్య, పాతగూడూర్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ సభ్యులు గుడిమల్ల సందీప్ కుమార్ ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై శనివారం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. మంత్రి వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు.

## నిడిగొండలో జరిగిన 1977-78 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం



జనగామ జూలై 29 (ప్రజామంటలు):

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం నిడిగొండ జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం పూర్వ విద్యార్థుల 1977-78 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు 45 సంత్సరాలు తర్వాత కలుసుకొని ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. వారి గురువులు 85 సంవత్సరాలు పైబడిన 5 గురు ఉపాధ్యాయులు వచ్చి విద్యార్థులను ఆశీర్వదించారు. గురువులు ఉపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి, నర్సయ్య, కాంతారావు, బాలయ్య, మాధవరెడ్డి, వెంకటరెడ్డి విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు నిడిగొండ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామన్నారు. కార్యక్రమం మిమిక్రీ కళాకారుడు కొండా శ్రీనివాస్ సమన్వయంతో చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రభాకరరెడ్డి, మనోహర్ రెడ్డి, నాగరాజు (యుఎస్ఎ), ధనలక్ష్మి, పద్మావతి, ఊర్మిళ, ప్రమీల, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా న్యాయమూర్తి నీలిమ



కోరుట్ల టౌన్ జులై 29 (ప్రజామంటలు)

కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల అష్టలక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో అధిక శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ నీలిమ కుటుంబ సమేతంగా విచ్చేసి అష్టలక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారి గాజులు, చీర, ఓడి బియ్యం అందజేసి ఆశీర్వచనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బూరుగు రామస్వామి గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ కటుకం రాజేంద్ర ప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్ రాజునాయక్, అర్చకులు రామకృష్ణమాచార్య, ఇందుర్తి మధుసూదనా చారి, తిరుకోవెల ప్రసాద్, చిలుక గంగాధర్, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు బిఎస్పీ పార్టీ అండగా ఉంటుంది

### - బిఎస్పీనాయకులు డా. తాళ్ళపల్లి వెంకటస్వామి



జనగామ జూలై 29 (ప్రజామంటలు)

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్ల కోసం బీఎస్పీ పార్టీ మద్దతు తెలుపుతూ వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచడమే కాకుండా ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులర్‌గా వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దుచేసి కారోబార్, బిల్ కలెక్టర్, సహాయ కార్యదర్శులుగా నియమించాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషన్ ఇవ్వాలని పెండింగ్ బిల్లును తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతి ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె 24 రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బిఎస్పీ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి డా. తాళ్ళపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ.... ఎన్నో ఏళ్లుగా గ్రామానికి వెట్టిచాకిరి చేస్తు గ్రామాల్లో చెత్తాచెదారం మానవుల జంతువుల కుళ్లిపోయిన శవాలు మురికి కాలువలు రోడ్ల వెంబడి శుభ్రం చేస్తూ నిత్యం దుర్భర జీవనం సాగిస్తున్న సిబ్బందికి వెట్టిచాకిరికి సరైన జీతం ఇస్తూ మాకంటూ ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు ఏ విధంగా సౌకర్యాలు కల్పిస్తారో అదేవిధంగా అన్ని రకాల సౌకర్యాలు గ్రామపంచాయతీ సిబ్బందికి కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ సిబ్బంది న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని లేని యెడల బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోక నిర్వహిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మోకినపల్లి చక్రపాణి, ఉపాధ్యక్షులు నల్ల రమేష్, నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు గంగారపు రజిని, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జీడి యాకుబ్, లింగాల ఘనపూర్ మండల అధ్యక్షులు బిక్షపతి, జగ్గర్గడ్ మండల అధ్యక్షులు వంగల కుమార్, స్టేషన్ ఘనపుర్ మండల ఉపాధ్యక్షులు చెరిపల్లి అరుణ్ కుమార్, రఘునాథపల్లి సోషల్ మీడియా ఇంచార్జి అరుణ్, మండల కార్యకర్త దిలీప్,ఎస్ ఎస్ యు ఇంఛార్జి మాధారపు విజయ్ కుమార్ వివిధ గ్రామాల గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. స్వేరో స్టూడెంట్ యూనియన్ జనగామ జిల్లా ఇన్చార్జ్ మాదారపు విజయ్ కుమార్, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలి



అక్కన్నపేట 29 జులై (ప్రజామంటలు)

అక్కన్నపేట మండలం కన్నారం గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం చెరువు మత్తడి వాగులో కొట్టుకుపోయి మృతి చెందిన పొన్నాల మహేందర్ కుటుంబాన్ని ఈరోజు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మహేందర్ మృతి చాలా బాధాకరమని, అతని అన్న మరియు తండ్రి గతంలో మరణించారని అతని తల్లి మాత్రమే ఉన్నారని ఒక్కగానొక్క కొడుకు ఆ తల్లికి ఆసరాగా నిలుస్తాడు అనుకుంటే ఈ విధంగా జరగడం బాధాకరమన్నారు. గత 50 సంవత్సరాలలో ఇంతటి భారీ వర్షాలు ఎప్పుడూ కురవలేదని రాష్ట్ర వ్యాప్తంగా వాగులు వంకలు చెరువులు నుండి మత్తల్లు పారుతున్నందున ప్రజలందరూ గమనించి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు స్వీయ నియంత్రణ పాటించాలని చిన్న అజాగ్రత్త వారి కుటుంబానికి గర్భశోకాన్ని మిగులుస్తుందని అన్నారు. అలాగే హుస్నాబాద్ నియోజకవర్గంలో దాదాపు 700 పై చిలుకు చెరువులు కుంటలు అన్నీ నిండి నిండుకుండలా ఉన్నాయని ఎక్కడ ఎలాంటి నష్టం జరగలేదని దేవుని దయ వల్ల వర్షాలు తగ్గుముఖం పట్టాయని అన్నారు. వీరితో పాటుగా బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, సిద్దిపేట జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, అక్కన్నపేట జడ్పిటిసి భూక్యమంగ, అక్కన్నపేట ఎంపీపీ మాలోతు లక్ష్మి, మాజీ జెడ్పిటిసి బీలు నాయక్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఎడబోయిన తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సౌదీ లో మరణించిన అనంతారం గ్రామవాసి

### - పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, డా. షేక్ చాంద్ పాషా





జగిత్యాల రూరల్ జూలై 29 (ప్రజామంటలు)

జగిత్యాల రూరల్ అనంతారం గ్రామ వాసి గుర్రం మహేష్ (పోస్ పోర్ట్ నం. డబల్యూ 4072813) ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియాకు వెళ్లగా, సౌదీ లో ప్రమాదశత్తు 06.07.2023 వ తేదీన దమామ్ లో మరణించాడు. అయితే సౌదీ నుండి మృతదేహం 603 ఎయిర్లైన్స్ విమానంలో వస్తుంది అని వారి కుటుంబ సభ్యులకు తెలియగా, హైదరాబాద్ ఎయిర్ పార్టీ నుండి స్వగ్రామానికి తీసుకురావడానికి ఉచిత అంబులెన్స్ కొరకు, వారు గ్రామసర్పంచ్ గంగా జలంధర్ తో కలిసి, టిపిసిసి ఎన్ఆర్ఐ కన్వీనర్ డా. షేక్ చాంద్ పాషా వారిని సాయం కోరారు. చాంద్ పాషా స్వయంగా ప్రిన్సిపల్ సెక్రటరీ వారికి లేఖ రాయడం జరిగింది. స్పందించిన సెక్షన్ ఆఫీసర్ చిట్టి బాబు వెంటనే అంబులెన్స్ ఏర్పాటు చేసి ఫోన్ లో సమాచారం అందించారు. మృతదేహంను అంబులెన్స్ లో తీసుకురావడానికి హైదారాబాద్ శంశాబాద్ ఏర్ పోర్ట్ కు మృతుని అన్న గుర్రం తిరుపతి వెళ్ళారు. గురువారం సాయంత్రం 5 గం.లకు మృతదేహం స్వగ్రామానికి చేరుకుంది. శుక్రవారం అంత్యక్రియలు జరిగాయి. మృతుడు మహేష్ కు బార్యతో పాటు, తల్లి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శుక్రవారం సాయంత్రం మహేశ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని కుటుంబానికి రూ. 5 లక్షల ఎన్ఆర్ఐ ఆర్థిక సహాయం చేయాలని టిపిసిసి ఎన్ఆర్ఐ కన్వీనర్ షేక్ చాంద్ పాషా (9949321330) డిమాండ్ చేశారు.

## ఎం.పి. సోయం బాబూరావు పై పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేసిన గిరిజన సంఘాలు



జనగామ జూలై 29 (ప్రజామంటలు)

తెలంగాణలోని లంబాడి గిరిజనుల గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆదిలాబాద్ ఎం.పి. సోయం బాబూరావు మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జనగామలో గిరిజన సంఘాల నాయకులు జనగామ పోలీసు స్టేషను ఎస్ హెచ్ ఎం కు పిర్యాదు చేశారు. బాబురావు అనుచిత వ్యాఖ్యలు చేసి 40 లక్షల లంబాడీల మనోభావాలను కించపరిచి మనోవేదనకు గురిచేసిన ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రాబోయే రోజులలో రెండు జాతుల మధ్య చిచ్చు చెలరేగకుండా చర్య తీసుకోవాలని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా సోయం బాబురావు అనుచిత వ్యాఖ్యలు వలన తెలంగాణలోని అనేక జిల్లాలలో గొడవలు అలజడులు జరిగి రెండు జాతుల ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారని, ఇప్పటికే మన దేశం లోనే ఈశాన్య రాష్ట్రాల పైన మణిపూర్ లో గొడవ జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికే సుమారు 170 మంది చనిపోవడం బాధాకరమని, ఈ విషయాలను దృష్టిలో పెట్టుని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లంబాడి గిరిజనుల మనోవేదనను దూరం చేయాలని

ఫిర్యాదులో కోరారు. జనగామ గిరిజన నాయకులు పిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజ్మీర స్వామి నాయక్ ,2 వార్డు కౌన్సిలర్ వాంకుడోత్ అనిత, ఎం.పిటిసి బిక్షపతి నాయక్, ఎఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు భూక్య వాసు నాయక్, జిల్లా అధ్యక్షుడు లకావత్ నరేష్ నాయక్, జివిఎస్ జిల్లా అధ్యక్షుడు కోర్ర రాజేందర్ నాయక్,ఎక్స్ ఎంపిటిసి కొర్ర కాలరాం నాయక్, ఉపాధ్యాయ సంఘ జిల్లా నాయకులు లచ్చి రామ్ నాయక్, నరసింహా నాయక్, కృష్ణా నాయక్, సీతారాం కిషన్ నాయక్, నాయక్ గోర్ సింగ్ నాయక్, శీను నాయక్ పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి మండలంలో పర్యటించి భారీ వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించిన జెఎస్ఆర్



ఎల్కతుర్తి జులై 29 (ప్రజామంటలు)

హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రములో భారీ వర్షాలకు కందుకూరి రాజలింగం అనంత లక్ష్మి, గోలి వెంకటేశ్వర్లు, గోలి బిక్షపతి, ఎర్ర పెద్ది అంజి రాజు ల యొక్క దెబ్బతిన్న ఇండ్లను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారీ వర్షాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, దెబ్బ తిన్న ఇండ్లకు ప్రభుత్వం మానవతా దృక్పథంతో నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామంలో ఇటీవల మరణించిన శ్రీపతి భద్రమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి మృతికి గల కారణాలు తెలుసుకొని వారి ఆత్మ కు శాంతి చేకూరాలని వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనగాని కిష్టయ్య, సదానందం పున్నం, అశోక్, అర్జున్, రాజేందర్, అంచనగిరీ వెంకటేష్, శ్రావణ్ రెడ్డి, వెంకటేష్, నాగరాజు, రమేష్, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ దేవాలయ నిర్మాణానికి రూ. 10,101 విరాళం



తరిగొప్పుల జులై 29 (ప్రజామంటలు)

మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న దుర్గమ్మ దేవాలయానికి కాసులబాధా రాజు తండ్రి కీర్తిశేషులు కాసులబాధా కమలయ్య జ్ఞాపకార్థంగా కనకదుర్గమ్మ దేవాలయ నిర్మాణానికి రూ. 10,101 ల విరాళాన్ని ఎంపీటీసీ అర్జుల మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ దామెర ప్రభుదాస్అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంకంశ్రీనివాస్, చిలువేరు ఉప్పలయ్య, వార్డ్ మెంబర్ కొమురయ్య, నాగరాజు, నేతుల సత్తయ్య, సుంకరి యాదయ్య, దండం రాములు, భాష బోయిన బాలరాజు, పుప్పాల ఐలయ్య, మాదర బోయిన కనకయ్య, మూడవతు భీమా, ఆవుల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## యధా స్వేచ్ఛగా, ఇష్ట రాజ్యాంగా మొరం దందా



ఎల్కతుర్తి జూలై 29 (ప్రజామంటలు)

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మొరం దందా యధా స్వేచ్ఛగా జరుగుతున్న పట్టించుకోని అధికారులు పట్టపగలే అధికారుల ముందు నుండి వెళ్తున్న కూడా చోద్యంగా చూస్తున్న అధికారులు నడుపుతున్న ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్లు కూడా లేవు దాదాపు 8 ట్రాక్టర్లతో ఉదయం 11 గంటలకు స్టార్ట్ అయిన ట్రాక్టర్లు సాయంత్రం వరకు కూడా బందు కాలేదు అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు ఇకనైనా అధికారులు పట్టించుకోని తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఎర్రగుంటపల్లె గ్రామం పోచమ్మ తల్లి బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించిన గ్రామవార్డు సభ్యులు, ప్రజలు. పాల్గొన్న మేడారం పిఏసిఎస్ చైర్మన్ బలరాం రెడ్డి



ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఆదేశించిన మేరకు గ్రామాలలో శానిటేషన్, క్లోరినేషన్ కార్యక్రమాలను పారిశుధ్య సిబ్బంది నిర్వహిస్తున్నారు. పంచాయతీ అధికారులు పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ తెలిపారు.

## బండి సంజయ్ కు పార్టీ జాతీయ పదవిని ఇవ్వడం సముచితం

**సికింద్రాబాద్ జూలై 29 (ప్రజామంటలు)**



కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ను భారతీయ జనతా పార్టీ నేషనల్ జనరల్ సెక్రటరీగా నియమించడం పట్ల ఆలిండియా కోలీ (ముదిరాజ్) సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో హర్షం వక్తం చేశారు. గత దీర్ఘకాలికంగా పార్టీకి విధేయుడిగా ఉంటూ, రాష్ట్రంలో బీజేపీ కి ఓ ఊపు తెచ్చిన బండి సంజయ్ కు జాతీయ ప్రధాన కార్యదర్శి పదవిని ఇవ్వడం సముచితం అని అన్నారు. ఈసందర్బంగా ఆయన బీజేపీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.



జగిత్యాల పట్టణంలోని మున్సిపల్ రోటరీ పార్క్ లో రూ. 50 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ దాసరి లావణ్య ప్రవీణ్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమీషనర్ నరేష్, డిఈ రాజేశ్వర్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు

## పేదల గొంతుక సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్



**నర్మేట్ట జులై 29 (ప్రజామంటలు):**

మండలంలోని వెల్దండ గ్రామములో నిరుపేద ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన కల్యాణపు సత్యనారాయణ కు అనారోగ్యంతో వైద్యానికి ఖర్చు కాగా, ఇట్టి విషయం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధి నుండి 1లక్ష రూపాయలను మంజూరు చేయించడం జరిగింది. ఇట్టి మంజూరైన చెక్కును బాధితుడు సత్యనారాయణ కు వారి గ్రామంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ.... సీఎంఆర్ఎఫ్ చెక్కును మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్ కి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, అలాగే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్ర వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపీపీ మంకేన ఆగారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బైరగోని రవీందర్ గౌడ్, మాజీ జేఏసీ చైర్మన్ రావుల గోవింద్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పుట్ట నర్సింహులు, చేర్యాల సత్యనారాయణ, చేర్యాల ఆంజనేయులు, మంకేన మోహన్ రెడ్డి, కాసర్ల ఉమాకర్, ఆగముల్ల పర్శరాములు, నాగపురి సత్తయ్య, సామాంతుల కనకయ్య, ఉదయ్, వేణు, రాజు, అజయ్, హేమంత్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# క్రాఫ్ట్ టీచర్స్ అవగాహన సదస్సు





**కోరుట్ల టౌన్ జులై 29 (ప్రజామంటలు)**

గురుకులం క్రాఫ్ట్ టీచర్ పరీక్ష రాయపోయే అభ్యర్థులకు పరీక్ష అవగాహన సదస్సు రామకృష్ణ డిగ్రీ కాలేజీలో తుమ్మనపెల్లి ఎంబేరుమండ్లు మెమోరియల్ సంస్థ నిర్వాహకులు తుమ్మనపెల్లి వెంకటేశ్వర్లు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న గురుకులం క్రాఫ్ట్ టీచర్ పరీక్ష గాను మొదటిసారిగా ఆన్లైన్ ద్వారా కంప్యూటర్ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. దీనికి గాను పరీక్ష అభ్యర్థులు ఇబ్బంది పడకుండా పరీక్ష అవగాహన రామకృష్ణ డిగ్రీ కాలేజీలో కళాశాల ప్రిన్సిపల్ బెజ్జారపు ప్రవీణ్ సహకారంతో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. దీనికి గాను 60 మంది కోరుట్ల నుండి పరీక్షకు హాజరై అభ్యర్థులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవడం జరిగింది.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఖమ్మానికి తొలిస్థానం

ఖమ్మం: 'స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్'లో 2023 జనవరి మాసానికి సంబంధించి జాతీయ స్థాయిలో ఇచ్చిన సూచీలో ఖమ్మం జిల్లా త్రీస్టార్ కేటగిరీలో దేశంలోనే తొలిస్థానం సాధించింది. కేంద్ర ప్రభుత్వం గ్రామాల్లో ఈ పథకం ద్వారా ఏటా అవార్డులు అందిస్తోంది. ఈ ఏడాది కేటగిరీల ఎంపికలో మార్పులు తీసుకొచ్చింది. 2023కు సంబంధించి ఇప్పటి వరకు ప్రతినెలా గుర్తింపు ప్రక్రియను చేపట్టింది. దీనిలో భాగంగా జనవరి 2023లో బహిరంగ మల, మూత్ర విసర్జన నిర్మూలన(ఓడీఎఫ్) ప్లస్ కేటగిరీలో 83.09 స్కోరుతో ఖమ్మం జిల్లా ప్రథమ స్థానంలో నిలిచినట్లు తాగునీరు, పారిశుద్ధ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. గృహాల్లో, సంస్థల్లో మరుగుదొడ్లు నిర్మించుకుని వినియోగించడం, గ్రామాల్లో ఘన వ్యర్థాలు, మురుగునీటి నిర్వహణ, కంపోస్టు షెడ్ల నిర్మాణం, పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతోపాటు వాల్ పెయింటింగ్ వంటి అంశాలను ప్రామాణికంగా తీసుకుని దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించారు. జనవరిలో జరిగిన సర్వే ప్రకారం ఖమ్మం జిల్లా మొత్తంగా 187.34 స్కోర్‌తో తొలిస్థానంలో నిలిచింది. జనవరిలో 83.09 స్కోర్ సాధించడంతో ఫిబ్రవరి ఒకటి నుంచి జిల్లా ఫోర్ స్టార్ రేటింగ్ దక్కించుకుంది. 75 స్కోర్ పైబడి సాధించే జిల్లాలకు నాలుగు నక్షత్రాల రేటింగ్ ఇస్తారు. జిల్లాకు దేశంలోనే మొదటి స్థానం దక్కడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. జిల్లాలో



589 గ్రామ పంచాయతీల్లో పల్లె ప్రగతి, ఇతర కార్యక్రమాల ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ, మిషన్ భగీరథతో అందిస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్, డీఆర్‌డీఏ అధికారుల పర్యవేక్షణలో పనులు చేపట్టి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. జాతీయ స్థాయిలో తొలిస్థానంలో నిలవడం గర్వకారణం. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులో జిల్లాను అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలపాల్సి ఉంది. జిల్లా, గ్రామ, మండల స్థాయిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో ఈ విజయం సాధ్యమైంది.

# సర్కారు వైద్యం.. రోగులకు ఉపయుక్తం



ఖమ్మం :వైద్యరంగాన్ని బలోపేతం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ఉభయ జిల్లాల్లో గతేడాది సత్ఫలితాలను ఇచ్చాయి. ఆరోగ్యశ్రీ, డయాలిసిస్, అధునాతన పరికరాలు, టీ హబ్ సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ఎన్నో ఏళ్ల నుంచి కాంట్రాక్టు పద్ధతిలో సేవలందిస్తున్న 79 మంది వైద్యుల సర్వీసును సర్కారు క్రమబద్ధీకరించింది. కొత్తగూడెం సర్వజన ఆసుపత్రిలో సిటిస్కాన్ సేవలను త్వరలో ప్రారంభించనుంది. ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాథలాబ్ సేవలు మొదలయ్యాయి. రెండు టిఫా పరికరాలతో గర్భిణులకు స్కానింగ్ పరీక్షలు విస్తృతపరిచింది. అత్యాధునిక పరికరాలతో గుండె సంబంధిత వైద్యసేవలు ఆరంభమయ్యాయి. 700 మంది వరకు గుండె సంబంధిత చికిత్సలు పొందారు. వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో ప్రత్యేక వైద్య నిపుణుల సేవలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఉపక్రమించింది. గిరిజనులకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో అశ్వారావుపేటలో రూ. 90లక్షలు, మణుగూరులో రూ. 1.06 కోట్లు, బూర్గంపాడులో రూ. 3 కోట్లు, ఇల్లెందులో రూ. 80 లక్షలతో ప్రభుత్వాసుపత్రులు, పాల్వంచలో రూ. 26లక్షలతో సామాజిక ఆరోగ్య కేంద్రం, భద్రాచలంలో రూ. 1.40కోట్లతో ఏరియా ఆసుపత్రిని విస్తరించనుంది. చర్ల ఆసుపత్రిలో రూ. 1.40కోట్లతో మెటర్నిటీ వార్డు నిర్మాణం పురోగతిలో ఉంది. ఇల్లెందు, పాల్వంచ, బూర్గంపాడు, భద్రాచలం, అశ్వారావుపేట, మణుగూరు ఆసుపత్రుల్లో ఆపరేషన్ థియేటర్లు అందుబాటులోకి వచ్చాయి. ఏజెన్సీలో రక్తహీనత, తలసీమియా, సికిల్‌సెల్ అనిమియా బాధితులకు రక్తం ఎక్కించడానికి బ్లడ్‌బ్యాంక్ స్టోరేజ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గతేడాది మాతా, శిశు మరణాల నివారణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. గర్భిణుల్లో రక్తహీనత సమస్యను అధిగమించడానికి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. మిడ్‌వైఫరీ విధానాన్ని విస్తృతపరిచి ప్రత్యేక శిబిరాలు నిర్వహించింది.

# అక్రమ దందాకు అడ్డుకట్ట పడేదెన్నడు?

డిజిటల్ :పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమార్కులు పక్కదారి పట్టిస్తున్నారు. గ్రామాల్లో దళారులు సిండికేట్‌గా మారి నల్లబజారుకు తరలిస్తున్నారు. వీరికి కొందరు రేషన్ డీలర్లు, ఎంఎల్ఎస్ పాయింట్ల అధికారులు, సిబ్బంది తోడవుతుండటంతో ప్రజా ధనం దుర్వినియోగమవుతోంది. ప్రభుత్వం ప్రజా పంపిణీ కింద అందజేసే దొడ్డు బియ్యం తినడానికి చాలా మంది వినియోగదారులు ఆసక్తి చూపడం లేదు. ఇలాంటి వారి నుంచి వేలిముద్రలు వేయించుకొని కిలోకు రూ.5 చొప్పున చెల్లించి డీలర్లు బియ్యాన్ని తీసుకుంటున్నారు. వాటిని బడా వ్యాపారులకు విక్రయిస్తూ అక్రమార్జనకు తెర తీస్తున్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ల విషయానికొస్తే రేషన్ దుకాణాలకు ఇవ్వాల్సిన బియ్యం కోటాలో కోతలు విధిస్తూ వాటిని అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం ఇదే దొడ్డు బియ్యానికి గరిష్ఠంగా రూ.32 వరకు కేటాయిస్తుండగా గతంలో పేదలకు రూపాయికి కిలో చొప్పున ఇచ్చేవారు. ప్రస్తుతం ఉచితంగా ఒక్కో వ్యక్తికి 5 కిలోల చొప్పున అందజేస్తున్నారు. బియ్యం దందా చేస్తున్న వారిపై నిఘా అంతంత మాత్రంగానే ఉంది. జిల్లాలోని కొన్ని బియ్యం మిల్లుల్లో రేషన్ బియ్యాన్ని రీ సైక్లింగ్ చేస్తున్నారు. రైల్వే స్టేషన్ల ద్వారా ఇతర రాష్ట్రాలకు చేరవేసే వారిపై పర్యవేక్షణ కొరవడింది. నామమాత్రంగా తనిఖీలు జరిపి 6 ఏ కేసులు నమోదు చేస్తున్నారు. వాస్తవానికి ఇలా దొరికిన వారంతా చిరు వ్యాపారులు. ఈ దందా వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరూ పట్టుబడటం లేదు. వారిపై ఉక్కుపాదం మోపితేనే అక్రమాలకు అడ్డుకట్ట పడుతుంది. అక్రమార్కులు కేసులకు భయపడటం లేదు.



పౌరసరఫరాల చట్టం ప్రకారం వాహనంలో సరకును తరలిస్తూ వ్యక్తి పట్టుబడితే వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తారు. అనంతరం అతడిపై 6-ఏ కేసు నమోదు చేసి సరకు ఆధారంగా జరిమానా విధిస్తారు. చెల్లించిన అనంతరం వాహనాన్ని తిరిగి ఇచ్చేస్తారు. దీంతో ఎలాంటి శిక్ష లేకుండానే బయటకు వచ్చే అవకాశం ఉంది. పలుమార్లు వాహనాల ద్వారా బియ్యం తరలిస్తూ పట్టుబడితే వాహన యజమానులపై పీడీ కేసు నమోదు చేసే అవకాశం ఉంటుంది. దీంతో వ్యాపారులు తమ పేర్లతో ఉన్న వాహనాలను ఉపయోగించడం లేదు. నెంబరు ప్లేట్లకు రంగులు పూయడం, మార్పులు చేర్పులు చేసి అధికారులనే తప్పుదోవ పట్టిస్తున్నారు.

# ఒకడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కి

## - పారిశ్రామికవాడపై సందిగ్ధం

వనపర్తి,:జిల్లా కేంద్రంలోని కొత్తకోట రోడ్డుతో పాటు ఇతర ప్రాంతాల్లోని పారిశ్రామికవాడ సలాలను నివాస ప్రాంతాలుగా మార్చే ప్రక్రియ ఒకడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కి అన్నట్లుగా సాగుతోంది. ముఖ్యంగా గతంలో పారిశ్రామిక ప్రాంతాలను తొలగిస్తారని ప్రకటించడంతో ఆయా ప్రాంతాల్లో సిరాస్తి వెంచర్లు వెలిశాయి. దీంతో పలువురు ఆయా ప్రాంతాల్లో సలాలు కొనుగోలు చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాల యంలోనూ కొన్ని వందల ప్లాట్ల కొనుగోలు ప్రక్రియను నమోదు చేశారు. అక్రమ లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవడంలో భాగంగా ఇళ్ల సలాలు కొనుగోలుచేసినవారు ఎల్ఆర్ఎస్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని ప్రభుత్వం కొత్త పథకాన్ని తీసుకొచ్చింది. అంతకు ముందు కొత్తకోటరోడ్డు, ఇతర ప్రాంతాల్లోని పారిశ్రామికవాడల్లో సలాలు కొన్నవారు ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకోగా అప్పట్లో స్వీకరించలేదు. పారిశ్రామిక ప్రాంతాల్లోని ప్లాట్లను నివాసాలకు అనుమతించేది లేదని పురపాలక సంఘంలో దరఖాస్తులను తీసుకోలేదు. దీంతో రెండోసారి ఎల్ఆర్ఎస్‌ను ప్రకటించినప్పుడు రూ.1000 చొప్పున రుసుంలు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వం నుంచి పారిశ్రామిక ప్రాంతాలను నివాస ప్రాంతాలుగా గుర్తిస్తున్నట్లు ప్రకటిస్తే అప్పుడు మిగిలిన మొత్తం చెల్లించి క్రమబద్ధీకరించుకోవచ్చని పురపాలక సంఘం అధికారులు పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రాంతాల్లోని సిరాస్తి వెంచర్లలో కొనుగోలు చేసిన సలాల క్రయవిక్రయాలు జరుగుతున్నాయని, రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని తెలియడంతో ప్లాట్ల యజమానులు సంబరపడ్డారు.

## త్యాగానికి ప్రతీక మొహర్రం



**రాయికల్ జులై 29 (ప్రజామంటలు)**

కుల, మతాలకు అతీతంగా మొహరం పండుగను శనివారం రాయికల్ పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు మహ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ త్యాగానికి ప్రతీక గా ముస్లింలు మొహర్రం నిర్వహిస్తారు. పవిత్ర పోరులో అమరులైన ఇమామ్ హుస్సేన్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులందరికీ పది రోజుల పాటు నివాళులర్పిస్తారు. పది రోజులపాటు పూజలందుకున్న పిరీలను నేడు సందర్భంగా నిమజ్జనం చేశారు.

## ఎల్లంపల్లి కట్టపై ఇక రయ్.. రయ్..



అంతర్గాం: పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన ప్రజలు, సందర్శకులు, పర్యాటకులు ఎన్నో ఏళ్లగా ఎదురుచూస్తున్న శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు రహదారుల నిర్మాణం పూర్తయింది. డ్యాం ఆనకట్టకు ఇరువైపులా కరకట్టలపై 6 కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణం చేపట్టారు. ప్రతిరోజూ ఈ దారి గుండా రెండు జిల్లాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ప్రజలతోపాటు స్థానిక రైతులు, మత్స్యకారులకు ఈ తారు రోడ్డు మరింత సౌకర్యంగా మారనుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు జలాశయం పూర్తయి ఎనిమిదేళ్లు కావస్తున్నా ఇన్ని రోజులుగా కర కట్టల మట్టి దారులపై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్డు పనులు ప్రారంభించినా మధ్యలో నిలిచిపోవడంతో మూడేళ్లపాటు కంకర రాళ్ల దారులపై ప్రజలు మరింతగా కష్టాలు ఎదుర్కొన్నారు. రోడ్డు బాగా లేనందున సెలవు, సాధారణ రోజుల్లో కుటుంబసభ్యులతో కలిసి డ్యాంను చూడాలన్న ఆసక్తి ప్రజల్లో తగ్గింది. ప్రస్తుతం తారు రోడ్డు నిర్మాణం జరగడంతో డ్యాం వద్దకు త్వరగా చేరుకోవచ్చు. దీంతో సందర్శకులు, పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశముంది. అత్యవసర సమయాల్లో సైతం రెండు జిల్లాల ప్రజలకు ఈ రోడ్డు వరంగా మారనుంది. కాగా కరకట్టల ప్రదేశం నుంచి ఇరువైపులా సమీప గ్రామాల ప్రధాన రహదారుల వరకు అనుసంధాన తారు రోడ్డు నిర్మిస్తే ప్రజల రాకపోకలకు పూర్తిస్థాయిలో సౌకర్యం ఏర్పడనుంది.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి



ఆసిఫాబాద్,:బడిలో ఉండాల్సిన బాలలతో పనులు చేయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అదనపు ఎస్పీ అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఏఆర్ హెడ్‌క్వార్టర్ వద్ద ఆపరేషన్ స్మైల్-09పై నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక బృందాలు జనవరి 1 నుంచి 31 వరకు జిల్లాలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి 43 మంది బాల కార్మికులను గుర్తించామన్నారు. ఆసిఫాబాద్ డివిజన్‌లో 21 మంది, కాగజ్‌నగర్ డివిజన్‌లో 22 మంది బాలబాలికలను గుర్తించి వారి తల్లిదండ్రు లు, పనులకు కుదుర్చుకున్న యజమానులకు అవగాహన కల్పిం చామన్నారు. పోలీసులు, విద్యా, రెవెన్యూ, కార్మిక శాఖలు, బాలల రక్షణ విభాగం అధికారుల సంయుక్తంగా తనిఖీలు చేపట్టి బాల కార్మికులను గుర్తించారని వివరించారు. బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల కార్మికులను ఎవరైనా గుర్తిస్తే డయల్-100 లేదా 1098లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ బృంద సభ్యులను అదనపు ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్, టాస్క్‌ఫోర్స్ సీఐ సుధాకర్, ఆపరేషన్ స్మైల్ ఆసిఫాబాద్ డివిజన్ ఇన్‌ఛార్జి ఎస్సై రామన్‌కుమార్, కాగజ్‌నగర్ డివిజన్ ఇన్‌ఛార్జి ఎస్సై ఎం.సర్కార్, జిల్లా సంక్షేమ అధికారిణి సావిత్రి, జిల్లా జెండర్ సమన్వయకర్త సత్యనారాయణ, జిల్లా లీగల్ సర్వీస్ సభ్యురాలు సూర్యకళ, షీ టీం ఇన్‌ఛార్జి ఎస్సై రాజేశ్వర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పడిపోతున్న పత్తి ధర

పెద్దేముల్:ధర పెరుగుతుందన్న ఆశతో రైతులు నెలల తరబడి ఇళ్లలోనే పత్తి పంటను నిల్వ చేసి ఎదురు చూస్తున్నారు. ధరలు మాత్రం వారి ఆశలను నీరుగారుస్తున్నాయి. జిన్నింగ్ మిల్లుల నుంచి డిమాండ్ లేనందున మిల్లులు రెండు నెలల క్రితంతో పోలిస్తే రైతులకు చెల్లించే ధరను క్వింటాలుకు రూ.9 వేల నుంచి రూ.7,900కి తగ్గించాయి. పత్తి పంటకు ఈ ఏడాది క్వింటాలుకు రూ.6,300 చొప్పున మద్దతు ధరను కేంద్రం నిర్ణయించింది.ఏధ్యలో ధర అమాంతం పడిపోయింది. రూ.7,200 నుంచి రూ.7,300 మధ్యన పలికింది. 15 రోజుల పాటు ఇదే ధర కొనసాగింది. సంక్రాంతి తర్వాత ధర పెరగడం మొదలైంది. రూ.7,400 నుంచి రూ.7950 మధ్యన ధర పలుకుతోంది. పత్తి పంటను సాగు చేసిన కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. ఇంకా ధర పెరుగుతుందేమోనన్న ఆశతో రైతులు మార్కెట్‌కు తీసుకురావడం లేదు. 70 శాతం పంట ఇంకా రైతుల ఇళ్లలోనే నిల్వ ఉంది. పెట్టిన పెట్టుబడులు వచ్చే పరిస్థితి కనిపించడం లేదని ఆందోళన చెందుతున్నారు. సీజన్ మొదట్లో క్వింటాలుకు రూ.9,300 ధర పలికింది. ఈ ధర సుమారు 20 రోజుల పాటు కొనసాగింది.లిడిసెంబరు మధ్యలో ధర అమాంతం పడిపోయింది. రూ.7,200 నుంచి రూ.7,300 మధ్యన పలికింది. 15 రోజుల పాటు ఇదే ధర కొనసాగింది. సంక్రాంతి తర్వాత ధర పెరగడం మొదలైంది. రూ.7,400 నుంచి రూ.7950 మధ్యన ధర పలుకుతోంది. పత్తి పంటను సాగు చేసిన కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. కౌలు డబ్బులు, విత్తనాలు, ఎరువులు మందులు, డీజిల్ ధరలు పెరగడంతో చేసిన అప్పులు భారంగా మారాయి

## పంచాయతీలకు

# రూ. 33 కోట్లు మంజూరు

ఆదిలాబాద్ :గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారులు, మురుగు కాలువలు మెరుగుపడనున్నాయి. ఉపాధిహామీ పథకం కింద మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ.33.08 కోట్లు మంజూరు చేస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పల్లె ప్రగతి, 15వ ఆర్థిక సంఘం నిధులు సరిపోక ఇబ్బందుల్లో ఉన్న పాలకవర్గాలకు తాజాగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావడం కొంత ఊరటనిచ్చింది. గతేడాది ఇదే పథకం కింద రూ.30 కోట్లకు సంబంధించి పనులు చేయగా రూ.18 కోట్ల బిల్లులు మాత్రమే చెల్లించారు. మరో రూ.12 కోట్లు రావాల్సి ఉంది. వడ్డీకి అప్పులు తెచ్చి పనులు చేసిన సర్పంచులు ఈ విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో మురుగు కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణం నిమిత్తం ఏటా మెటీరియల్ కాంపోనెంట్ నిధులను విడుదల చేస్తారు. కూలీల చెల్లింపులకు 40 శాతం, నిర్మాణ సామగ్రి వాటా కింద 60 శాతం నిధులను ఆయా పంచాయతీలకు కేటాయిస్తారు. సాధారణంగా ఈ పనులను స్థానిక ఎమ్మెల్యేల సూచనతో కలెక్టర్ ఛైర్మన్‌గా ఉన్న కమిటీ ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతారు. మొదటి విడత కింద 179 పనులకు రూ.13.78 కోట్లు, రెండో విడత కింద 266 పనులకు రూ.20.30, మొత్తం 445 పనులకు గాను రూ.33.08 కోట్లు మంజూరయ్యాయి. పంచాయతీరాజ్ శాఖ ఇంజినీర్లు పనులను పర్యవేక్షించనున్నారు. పంచాయతీ పాలకవర్గం తీర్మానాన్ని అనుసరించి ఎక్కడ సీసీ రోడ్డు, మురుగు కాలువ నిర్మాణం చేపట్టాలో నిర్ణయించనున్నారు. నామినేషన్ పద్ధతిన పాలకవర్గం సూచించిన వ్యక్తి పనులు చేస్తే.. సర్పంచి పేరిట



బిల్లులు విడుదలవుతాయి. గతంలో గడువు తక్కువగా ఉందని హడావుడిగా పనులు పూర్తి చేయడంతో కొన్నిచోట్ల నాణ్యత లోపించింది. ఆర్థిక సంవత్సరం ముగియడానికి రెండు నెలలే సమయం ఉండటంతో ఈలోగా పనులు చేయాలి. లేకపోతే నిధులు వెనక్కిమళ్లే ప్రమాదముంది. దీంతో త్వరగా తీర్మానం పూర్తి చేసి పనులు ప్రారంభించేందుకు సన్నద్ధమవుతున్నారు. జిల్లాలో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి రెండు విడతలుగా రూ.33.08 కోట్లు మంజూరయ్యాయి. రెండో విడత కింద మంజూరైన రూ.20.30 కోట్లకు సంబంధించి పాలనాధికారి ఆమోదం తీసుకోవాల్సి ఉంది. మార్చి 25 లోగా పనులను పూర్తి చేయాలి. తర్వాత ఎంబీ రికార్డు తయారు చేసేందుకు అవకాశం ఉంటుంది. పనులు చేయకపోతే నిధులు వెనక్కి వెళ్లిపోతాయి.

# కొనుగోలు కేంద్రం లేక రైతుల అవస్థలు

కొల్లాపూర్:జిల్లాలోని కృష్ణాతీరం తదితర ప్రాంతాల్లో ఈసారి సీజన్‌లో విస్తారంగా మిర్చి పంటలను సాగు చేశారు. కానీ ప్రభుత్వపరంగా మార్కెట్ లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. దిగుబడి బాగానే ఉన్నా.. పంటల సాగుకు పెట్టుబడులు కూడా ఎక్కువయ్యాయని రైతులు పేర్కొన్నారు. మార్కెట్‌యార్డులో మిర్చిపంటలు కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 7 వేల ఎకరాలకుపైగా మిరప పంటను సాగు జరగగా కొల్లాపూర్ ప్రాంతంలో 250 ఎకరాల్లో మిర్చిపంటలు సాగు చేశారు. తీరప్రాంతాలైన సోమశిల, అమరగిరి, జటప్రోల్, కొప్పునూర్, తదితర గ్రామాలు, పదర, తెల్కపల్లి మండలాల్లోని వివిధ గ్రామాలతో పాటు ఈ మిర్చి పంటలను సాగు చేయడం జరిగింది. ఎకరానికి రూ.60వేల దాకా వ్యయమైంది. దిగుబడి కూడా 13 నుంచి 15 టన్నుల వరకు వచ్చింది. ప్రైవేట్ మార్కె ట్‌లో కిలో రూ.350 దాకా మిర్చి ధర పలుకుతోంది. తాము పంటల సాగు చేసి మిర్చి విక్రయించడానికి వెళ్తే కిలో కిలో రూ.200 కూడా రావడం లేదని సోమశిలకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగునీళ్లకు కూడా ఇబ్బంది పడ్డామని అధిక వ్యయంతో శ్రీశైలం తిరుగుజలాలు, బోరు నీటిని పైపుల ద్వారా పొలాలకు పారించుకున్నామన్నారు. ప్రైవేట్ మార్కెట్లో మాత్రం తక్కువ ధర అడగడంతో నష్టం వచ్చే పరిస్థితులు నెలకొన్నాయి. అధికారుల సూచనలతో పంటల మార్పిడి చేసుకొని వాణిజ్యపంటలు సాగు చేసినా గిట్టుబాటు ధర రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రభుత్వ మార్కెట్లలో మిర్చిపంటలను కొనుగోలు చేయాలని కోరారు. నిల్వ ఉంచడంతో బరువు తగ్గి తరుగు సమస్య తలెత్తే అవకాశం ఉందన్నారు.



ఉద్యానశాఖ అధికారి లక్ష్మణ్ స్పందిస్తూ జిల్లా అధికారుల దృష్టికి మిర్చిపంట రైతుల సమస్యలను తీసుకెళ్తామన్నారు. మిర్చి దిగుబడి బాగానే వచ్చినా.. ఆశించిన ధర రావడం లేదు. సమీపంలోని నాగర్‌కర్నూల్ మార్కెట్ యార్డులో కూడా కొనుగోలు చేయడం లేదు. దీంతో 120 కిలోమీటర్ల దూరంలో ఉన్న హైదరాబాద్‌కు తీసుకెళ్లాల్సి వస్తోంది. కిరాయి రూ. 10వేలకు పైగా ఖర్చువుతోంది. అక్కడ వేచి ఉంటే మరింత ఖర్చు పెరుగుతోంది. పంట అమ్మితే పెరిగిన ధరలతో ఖర్చులు కూడా మిగిలే పరిస్థితులు లేవు. విక్రయించుకోవడానికి స్థానికంగా మార్కెట్ లేదు.ప్రభుత్వపరంగా మిర్చిపంటలు కొనుగోలు చేయాలి. నాకున్న మూడు ఎకరాల్లో మిర్చిపంట సాగు చేశాను. ఎకరాకు 6 నుంచి 7 క్వింటాళ్ల దాకా దిగుబడి వచ్చింది. ఎకరాకు రూ.60 వేల దాకా ఖర్చు పెట్టా. కానీ క్వింటా రూ.2,000 కూడా రావడం లేదు. మిర్చి పంట దిగుబడి చూసి సంతోషించినా గిట్టుబాటు లేక నష్టాలపా లవుతున్నాం. అధికారులు స్పందించి ప్రభుత్వపరంగా కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి.

# ఏడేళ్లుగా పనిచేయని ఎత్తిపోతలు



మక్తల్: నీటి వనరులు ఉన్నా వర్షాధార పంటలు సాగు చేసుకొని నష్టపోతున్నామని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎత్తిపోతల పథకాల ఆవిర్భావం నుంచి ఐడీసీ ద్వారా ప్రభుత్వమే నడిపించేది. 2010లో అప్పటి ప్రభుత్వం రైతులకు నిర్వహణ బాధ్యత అప్పగించింది. ఐదేళ్లపాటు రైతులు సంఘాలుగా ఏర్పడి నడిపించారు. కాల్వల పూడికతీత పనుల మరమ్మతులకు రూ.లక్షలు వెచ్చించడం శక్తికి మించిన భారం కావడంతో 2015 నుంచి ఎత్తిపోతలు మూతపడ్డాయి. పస్పుల, ముస్లాయిపల్లి, ఎత్తిపోతల పథకాల కింద 5,300ల ఎకరాలకు సాగునీరందటం లేదు. ఐడీసీ ద్వారా నిర్వహించే ఎత్తిపోతల పథకాలను ఆయకట్టు రైతులు ఒక్కో ఎత్తిపోతలకు సంబంధించి సంఘంగా ఏర్పడి పంట కాలానికి రూ.500 నుంచి రూ.వెయ్యి వరకు వసూలు చేసి 2015 వరకు ప్రయివేటు లష్కర్లను నియమించుకొని నడిపించారు. కాల్వలు పూడిక తీయక, పంప్‌ల మరమ్మతుకు రూ.లక్షల్లో వెచ్చించడం శక్తికి మించిన భారం అయ్యింది. ఎత్తిపోతలు నడుపుకోలేని పరిస్థితి ఏర్పడింది. 2015 తర్వాత అవి మూతపడ్డాయి. ముస్లాయిపల్లి 2 ఎత్తిపోతల కింద 1600ల ఎకరాల ఆయకట్టు ఉండగా ఒక పంప్ మాత్రమే నడుపుకొని 600ల ఎకరాలకు సాగునీరందిస్తున్నారు. పస్పుల ఎత్తిపోతల కింద 3500ల ఎకరాలు, ముస్లాయిపల్లి 1 కింద 800ల ఎకరాలు, ముస్లాయిపల్లి 2 కింద వెయ్యి ఎకరాల ఆయకట్టు ఉంది. మొత్తం 5300ల ఎకరాలకు సాగునీరందటం లేదు. అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో లిఫ్టు మరమ్మతులు చేయకపోవడంతో పొలాలకు సాగు నీరందటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటిపారుదల శాఖ పరిధిలోకి ఈ పథకాలు వచ్చినందున ఆ శాఖ అధికారులు మూతపడ్డ లిఫ్టులు ప్రారంభించి ఆయకట్టుకు నీరందించాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై నీటిపారుదల శాఖ అధికారులను వివరణ కోరగా లిఫ్టుల మరమ్మతులకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. చివరి ఆయకట్టు వరకు నీరందించాలి : ముస్లాయిపల్లి 1 లిఫ్ట్ కింద 800ల ఎకరాలకు సాగునీరందక చిన్నపాటి రైతుల భూములు బీడు భూములుగా మారి రైతులు వలసబాట పడుతున్నారు. లిఫ్ట్ కింద నాకు ఐదెకరాల భూమి ఉంది. వర్షాధార పంటలు వేసుకొని ఒక యేటా పండితే మరో యేటా పండక నష్టపోతున్నాను. ఎత్తిపోతలు నడిపించి చివరి ఆయకట్టు వరకు సాగునీరందించాలి. పస్పుల లిఫ్ట్ కింద సాగునీరందక వర్షాధార పంటలు సాగు చేశాను. దిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోవడంతో పెట్టుబడులు సైతం అందక అప్పులు పెరిగిపోయాయి. నాకున్న ఐదెకరాల్లో ప్రతి ఏటా వర్షాధార పంటలు సాగు చేస్తున్నాను. సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి లిఫ్ట్‌లకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలి.

# స్త్రీనిధి రుణాల్లో చేతివాటం..



ఆదిలాబాద్: మహిళలకు ఆర్థిక పరిపుష్టిని కల్పించేందుకు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను ఏర్పాటుచేసి ప్రోత్సహిస్తోంది. తక్కువ వడ్డీకి రుణాలను అందిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా స్త్రీనిధిని ఏర్పాటు చేశారు. సంఘ సభ్యుల్లో చాలామంది నిరక్షరాస్యులు, బీడీ కార్మికులు కావడంతో.. క్షేత్రస్థాయిలో కొందరు సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంఘాలు, పథక అధికారులకు మధ్య వారధిగా రిసోర్స్‌పర్సన్లు (ఆర్పీలు) వ్యవహరిస్తుంటారు. సంఘ సభ్యులతో ప్రతినెలా సమావేశాలు నిర్వహించడం, తీసుకున్న రుణాలు, చెల్లింపులు తదితర అంశాలపై చర్చించడం వీరి ముఖ్య విధి. కానీ కొందరు ఆర్పీలు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. సమావేశాలకు హాజరుకావడం లేదు. రసీదుల చెల్లింపు చాలావరకు కనిపించడం లేదు. సభ్యులు చెల్లించిన కిస్తీలను సకాలంలో బ్యాంకులకు చెల్లించకుండా తమ అవసరాలకు వాడుకుంటున్నారు. బ్యాంకు నుంచి రుణం పొందాలన్నా ఎంతోకొంత చెల్లించక తప్పదనే పరిస్థితిని కల్పించారు. దీంతో చాలామంది సభ్యులు స్త్రీనిధి రుణాలపై పెద్దగా ఆసక్తిని చూపడం లేదని తెలుస్తోంది. కొద్దిరోజుల కిందట నిర్మల్ పట్టణంలోని ఓ బ్యాంకు పరిధిలో స్వయం సహాయక సంఘాల కోసం రూ.30 లక్షలకు పైగా రుణాలు మంజూరుచేశారు. అయితే సభ్యులు తిరిగి చెల్లించినా బ్యాంకులో జమకాలేదు. బ్యాంకు సిబ్బంది విచారణ జరిపితే ఆర్పీలే తమ అవసరాలకు వాడుకున్నారనే విషయం బయటపడింది. దీంతో పథక అధికారులను సంప్రదించారు. ఎవరెవరికి మంజూరుచేశారు, ఎంత మొత్తం ఇచ్చారనే వివరాలను ఆరా తీశారు. సంబంధిత ఆర్పీలపై ఒత్తిడి పెంచడంతో.. కొంత గడువు తీసుకొని దాదాపు మెజార్టీ స్థాయి డబ్బులు బ్యాంకుకు చెల్లించినట్లు సమాచారం. ఈ విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారని తెలుస్తోంది. స్త్రీనిధి రుణం తీసుకునే సంఘాలు ముందుగా తీర్మానం చేసి అందరూ సంతకాలు చేయాలి. వీటి సాయంతో సంఘ అధ్యక్షురాలు, ఆర్పీ రుణం కోసం బ్యాంకు సిబ్బందిని సంప్రదిస్తారు. అన్నింటినీ నిర్ధారణ చేసుకున్నాక.. అది మంజూరవుతుంది. దీన్ని సంఘం మొత్తం వినియోగించుకుంటారు. తిరిగి ప్రతినెలా క్రమం తప్పకుండా చెల్లించాల్సిన బాధ్యత సభ్యులందరిదీ. అయితే సభ్యులకు తెలియకుండా, వారి సంతకాలు, వేలిముద్రలు దుర్వినియోగం చేస్తూ రుణాలను పక్కదారి పట్టిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. నిర్మల్ పట్టణం నాయిడివాడ ప్రాంతానికి చెందిన ఓ మహిళ స్వయం సహాయక సంఘ సభ్యురాలు. సోలార్ విద్యుత్తును ప్రోత్సహించేందుకు సంఘ సభ్యులకు రూ.లక్ష రుణం మంజూరు చేస్తున్నారు. దీంతో ఈమె కూడా రుణం కోసం సంబంధిత అధికారులను సంప్రదించారు. ఆమె పేరిట రూ.లక్ష రుణం ఇదివరకే తీసుకున్నారని, కొత్తగా మంజూరుకాదని చెప్పడంతో.. అవాక్కయ్యారు. తనకు తెలియకుండా, తన పేరిట రుణం ఎలా మంజూరైందో తెలియక బిక్కమొహం వేశారు. మెప్మా పరిధిలో జరుగుతున్న తతంగానికి ఇది అద్దం పడుతోంది. సంఘ సభ్యురాలికి కనీస సమాచారం లేకుండా, ఆమె ప్రమేయం లేకుండా ఏకంగా రూ.లక్ష రుణం ఎలా మంజూరైందన్నది అధికారులకే తెలియాలి.

# ఒక్క రూపాయి దాటితే రూ.25 వేలు భారం!



కొత్త పన్ను విధానాన్ని ఎంచుకునే వారికి ఊరట కల్పిస్తూ ప్రభుత్వం పన్ను రాయితీ పరిమితిని రూ.7 లక్షలకు పెంచింది. అంటే సెక్షన్ 87ఏ కింద వచ్చే ప్రయోజనాన్ని రూ.12,500 నుంచి రూ.25,000 వేలకు పెంచింది. ఇది రూ.7 లక్షల లోపు వార్షిక ఆదాయం పొందే మధ్య తరగతి వేతన జీవులకు ఆకర్షణీయమే. అయితే, అంతకంటే ఎక్కువ ఆదాయం ఉన్న వారికి ఇది ప్రయోజనకరమేనా? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. రూ.7 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉన్నవారిలో పాత లేదా కొత్త పన్ను విధానాల్లో ఏది ప్రయోజనకరంగా ఉంటుందనే చర్చ మొదలైంది. పన్ను, పెట్టుబడి నిపుణుల అభిప్రాయం ప్రకారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త ఆదాయపు పన్ను శ్లాబులను సరళీకృతం చేసేందుకు సెక్షన్ 87ఏ ప్రయోజనాన్ని పెంచారు. ఇంతకు ముందు ఈ సెక్షన్ కింద రూ.5 లక్షల వరకు ప్రయోజనం ఉండేది. తాజాగా రూ.7 లక్షలకు పెంచారు. అంటే, రూ.7 లక్షల వరకు ఆదాయం ఉన్నవారు పన్ను రాయితీని పొందడం ద్వారా పన్ను చెల్లింపుల నుంచి పూర్తి మినహాయింపు పొందొచ్చు. అయితే రూ.7 లక్షలకు మించి ఒక్క రూపాయి ఆదాయం ఎక్కువగా ఉన్నా(రూ.3 లక్షల కంటే ఎక్కువ ఉన్న ఆదాయంపై) పన్ను చెల్లించాల్సి ఉంటుంది. వీరికి సెక్షన్ 87ఏ ప్రయోజనం వర్తించదు. వార్షిక ఆదాయం రూ. 7 లక్షల పైన ఉంది కాబట్టి సెక్షన్ 87ఏ కిందకి వచ్చే రిబేట్ లభించదు. దీంతో రూ. 3,00,001 నుంచి పన్ను చెల్లించాల్సి వస్తుంది. అంటే ఆదాయంలో రూ.1 పెరిగినా రూ.25 వేలు పన్ను రూపంలో చెల్లించాలి.

# సమీర్ శర్మకు ఆర్థిక సవాళ్లు

విజయవాడ, : వీడ్కోలు సభలో ఏం మాట్లాడతారు..? రిటైరయ్యే అధికారిని పొగడ్తల్లో ముంచెత్తుతారు. వచ్చే అధికారి నైపుణ్యాన్ని ప్రస్తావిస్తారు. కానీ.. ఆ వీడ్కోలు సభలో రాష్ట్రంలోని బర్నింగ్ టాపిక్కే చర్చకు వచ్చింది. రామేశ్వరం వెళ్లినా.. తప్పలేదన్నట్టుగా ఆ అంశంపై మాట్లాడేశారు. ఇదే ఇప్పుడు ఏపీ సచివాలయవర్గాల్లో చర్చగా మారిం ది. ఇంతకీ ఏంటా టాపిక్కు..?కొంతకాలంగా ఏపీ అనే మాట వినపడి తే చాలు.. రాజకీయ, అధికార వర్గాల్లో ఆర్థిక కష్టాల గురించే ప్రధా నంగా చర్చకు వస్తోంది. విషయం ఏదైనా.. ఇదో రెగ్యులర్ టాపిక్‌గా మారిపోయింది. చివరికి అధికారుల వీడ్కోలు సభల్లో రాష్ట్ర ఆర్థిక కష్టాలే ప్రస్తావనకు వస్తున్నాయి. సీఎస్‌గా పదవి విరమణ చేసిన ఆదిత్యనాథ్ దాస్‌కు వీడ్కోలు పలికేందుకు సమావేశం ఏర్పాటు చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు.. సచివాలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదిత్యనాథ్ దాస్ చేసిన సేవలను.. ఆయనతో కలిసి పనిచేసినప్పటి అనుభవాలను గుర్తు చేసుకున్నారు కొందరు. కానీ.. వీడ్కోలు సభలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పైనా ఆసక్తికరమైన ప్రస్తావన వచ్చింది.ఆదిత్యనాథ్ దాస్ సేవలను గుర్తు చేసుకుంటూనే.. ఓ ఐఏఎస్ అధికారి చేసిన కామెంట్ ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి అద్దం పట్టేలా ఉందనే చర్చ జరుగుతోంది. వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఆసీనియర్ ఐఏఎస్.. సచివాలయం లో పరిస్థితులను వివరిం చారు. చిన్న చిన్న ఇబ్బందులను కూడా సీఎస్ పరిగణనలోకి తీసుకుని.. పరిష్కరించేవారని చెప్పారు. ఇటీవల సచివాలయంలోని చాలా మంది మంత్రులు.. ఉన్నతాధికారుల ఛాంబ ర్లలో ఏసీలు పనిచేయలేదని చెబుతూనే.. అక్కడితో ఆగకుండా దీనికి కారణం ఆర్థికశాఖే అని చిన్నపాటి సెటైర్ వేశారు. ఆ ఐఏఎస్ ఏదో అలా చెప్పారులే అని అంతా అనుకుంటున్న తరుణంలోనే.. ఆదిత్యనా థ్ దాస్ మరో బాణం విసిరారు. కొత్త సీఎస్ సమీర్ శర్మకు ఆర్థిక వనరుల సమీకరణే ప్రధాన సవాల్‌గా కుండబద్దలు కొట్టేశారు. మీకు సాయం చేయడానికి ఆర్థికశాఖ ఉన్నతాధికారి గారా రావత్ ఉన్నారని కొంత ధైర్యం చెప్పారు. ఈ రెండు అంశాలూ సాధారణ ప్రస్తావనల్లా అనిపిస్తోన్నప్పటికీ ప్రస్తుతం సచివాలయవర్గాల్లో పెద్దగా చర్చగా మారిపోయాయి.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉందో.. ఇద్దరూ చక్కగా చెప్పేశారని చెవులు కొరుక్కుంటున్నారు. పైగా ఆదిత్య నాథ్ దాస్ .. సీనియర్ అధికారి రావత్ పేరును ప్రస్తావించడంపై చర్చ మరింత వేడెక్కుతోంది. వివిధ శాఖలకు చెందిన చాలామంది ఉన్నతాధికారులతోపాటు ఆర్థికశాఖఅధికారులు..రావత్,మరో ఆఫీసర్ సత్యనారాయణల మీద గుర్రుగాఉన్నారు. తాముపంపిన ఎన్నో ప్రతి పాదనలను తొక్కి పెట్టేస్తున్నారని.. చిన్న పనులు కూడా జరగకుండా అడ్డుపడుతున్నారని అసహనంతో ఉన్నారట. ఇప్పుడు వీడ్కోలు సభే సరైన సమయం అనుకున్నారో ఏమో.. ఓ ఐఏఎస్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మాజీ సీఎస్ ఏకంగా రావత్ పేరు ప్రస్తావించారు. దీంతో అసలు కార్య క్రమంపై చర్చ పక్కకుపోయింది. ఏపీ డబ్బుల కష్టాలే సచివాలయాల వర్గాల్లో బర్నింగ్ టాపిక్‌గా మారిపోయింది

# యాసంగికి యూరియా కరువు



వైరా, : యాసంగి వరి సాగు జిల్లా రైతులకు భారంగా మారుతోంది. యూరియా కొరతతో జిల్లా రైతులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పక్షంరోజులుగా యూరియా కొరతతో రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. జిల్లాలో యాసంగికి అవసరమైన యూరియా కోటాకు సంబంధించి ఇప్పటివరకు సగం ఎరువు కూడా రైతులకు సరఫరా చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు ఎలాగైనా యూరియా సరఫరా చేయాలని కొంతమంది డీలర్లు అనేక ప్రయత్నాల ద్వారా కొంత యూరియాను తీసుకొచ్చినా అందుకోసం అయిన అదనపు ఖర్చును కలిపి రైతులకు యూరియాను ఎక్కువ ధరలకు విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు ఎరువులకు కంపెనీలు రైతులకు అవసరం లేని రసాయన ఎరువులను కొనుగోలు చేస్తేనే యూరియా సరఫరా చేస్తామని ఆంక్షలు విధిస్తుండటంతో యూరియా కొరత ఏర్పడింది. యాసంగిలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 1.25లక్షలకు పైగా ఎకరాల్లో వరిసాగు చేశారు. 81వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగుచేశారు. ఈ పైర్లకు యూరియా వాడకం కూడా కీలకంగా ఉంటుంది. ఇంకా వేలాది ఎకరాల్లో వరినాట్లు వేస్తున్నారు. యాసంగిలో ఇప్పటివరకు 58,101మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రావల్సి ఉండగా 33,246మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చింది. అధికారులు ఇచ్చిన ప్రతిపాదనల మేరకు ఇంకా 24,855మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రావల్సి ఉంది. అలాగే డీఏపీ 30,768మెట్రిక్ టన్నులకుగానూ 11,143మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చింది. ఇంకా 19,625మెట్రిక్ టన్నుల డీఏపీ రావల్సి ఉంది. ఎంవోపీ 15,311మెట్రిక్ టన్నులకుగానూ 2,412మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చింది. ఎనపీకేఎసకు చెందిన 62,400మెట్రిక్ టన్నులకుగానూ 34,483మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చింది. 27,917మెట్రిక్ టన్నులు రావల్సి ఉంది. మొత్తంగా అన్నిరకాల ఎరువులు కలిపి 1,67,780మెట్రిక్ టన్నులు రావల్సి ఉండగా 83,322మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చింది.

# సాగుకు కోతలు-కార్పొరేట్లకు ఊతం

డెబ్బయి శాతం ప్రజలు ఆధారపడ్డ వ్యవసాయరంగానికి బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసింది. సాగు పద్దులో అన్నింటికీ కోతలు పెట్టింది. సంక్షోభం, ఆపై మాంద్యం ప్రభావంతో సేద్యపురంగం కుదేలవగా, కోవిడ్ విలయం తోడు కావడంతో రైతుల, వ్యవ సాయ కార్మికుల, గ్రామీణ ప్రజల జీవనోపాధి దెబ్బతింది. కార్పొరేట్లకు ఎన్ని ఉద్దీపన పథకాలిచ్చినా పారిశ్రామిక వృద్ధి పెరగలేదు. కానీ కోవిడ్ క్లిష్ట సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థను ఆదుకున్నది ఒక్క వ్యవసాయమే. మోడీ ప్రభుత్వం అదేమీ పట్టించుకోకుండా ఆ రంగానికి 2023-24 బడ్జెట్‌లో కత్తెర పెట్టింది. మరోవైపు వ్యవసాయరంగ కార్పొరేటీకరణకు నడుంకట్టింది. విరివిగా ప్రకృతి సేద్యం, డ్రోన్ల వాడకం, స్టార్టప్‌లకు ప్రత్యేకనిధి, సహకారరంగంపై కేంద్ర పట్టు బిగింపునకు మరిన్ని చర్యలు చేపడతామని ప్రకటించింది. ప్రత్యామ్నాయ ఎరువుల ప్రోత్సాహానికి 'పిఎం-ప్రణామ్' అనే పథకాన్ని ప్రతిపాదించింది. డెయిరీ, ఫిషరీస్ సహా వ్యవసాయ రుణ లక్ష్యాన్ని రూ.20 లక్షల కోట్లుగా సర్కారు పేర్కొంది. కాగా బ్యాంక్ రుణాలు వాస్తవ సాగుదారులకు అందట్లేదు. గత బడ్జెట్‌కు ఇప్పటికి వ్యవసాయానికి రూ.28 వేల కోట్లకుపైన కోత పడింది. 2022-23లో 1,51,521 కోట్లు ప్రతిపాదించారు. అప్పటి మొత్తం బడ్జెట్‌లో 3.84 శాతం. 2023-24లో 1,44,214



కోట్లు అన్నారు. మొత్తం బడ్జెట్‌లో 3.20 శాతం మాత్రమే. మునుపటి కంటే 0.64 శాతం తగ్గింది. తగ్గుదల సుమారు 28 వేల కోట్లు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేసేందుకంటూ అమలు చేస్తున్న పిఎం కిసాన్, విపత్తుల వలన పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునే క్రాప్ ఇన్సూరెన్స్, రైతులకు కనీస మద్దతు ధర, పేదలకు ఆహార భద్రత కల్పించేందుకు ఉపకరించే ఫుడ్ సబ్సిడీ, తిండిగింజల సేకరణ పద్దుకూ కోతలే పెట్టారు. ఎరువుల సబ్సిడీకీ కత్తెరలే. ఎంఎస్‌పి గ్యారంటీకి చట్టబద్ధత కోసం రైతులు ఉద్యమిస్తుండగా బడ్జెట్‌లో ఆ అంశం మాటమాత్రమైనా ప్రస్తావించలేదు.

# చిలక పచ్చ కోక లో కట్టిపడేస్తున్న జాన్వీ పాప



దివంగత నటి శ్రీదేవి కూతురిగా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది జాన్వీ. ఆమె బాలీవుడ్ లో తెరంగేట్రం చేసి దాదాపు ఐదు సంవత్స రాలు అవుతున్నా చెప్పుకోతగిన హిట్ మాత్రం ఆమెకు దక్కలేదు. దీంతో తన దృష్టి దక్షిణాదిపై పెట్టింది. సౌత్ లో తనను తాను ప్రూవ్ చేసుకోవడానికి కసరత్తులు మొదలుపెట్టింది. ఇప్పటికే టాలీవుడ్ లో ఎన్టీఆర్ సరసన ఛాన్స్ కొట్టేసింది.ఈ దేవర మూవీ కనుక హిట్ అయితే తెలుగులో జాన్వీ కి ఆఫర్లు క్యూలు కట్టే అవకాశం లేకపోలేదు. ఈ మూవీకి ముందే ఆమెకు ఆఫర్లు వస్తున్నా ఆచితూచి అడుగులు వేయాలి అనే ఉద్దేశంతో తొందరపడి ఎలాంటి ఆఫర్లు ఒకే చేయడం లేదు. ఈ మూవీ రిసల్ట్ తర్వాతే తెలుగులో కొత్త సినిమా అంగీకరించాలని అనుకుంటోందట. ఇదిలా ఉండగా జాన్వీ సోషల్ మీడియాలో చాలా చురుకుగా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూనే ఉంటుంది. ఆ ఫోటోలతో అభిమానులకు కనువిందు చేస్తూ ఉంటుంది. ఎప్పుడూ మోడ్రన్ డ్రెస్సులో దర్శనమిచ్చే జాన్వీ తాజాగా చీరలో మెరిసింది. ఆకు పచ్చని చీరకు బ్లూ కలర్ బ్లౌజ్ పెయిర్ చేసింది. చూడటానికి రెండు కళ్లు సరిపోవే అనట్లుగా ఉంది. ఈ ఫోటోలు చూస్తుంటే జాన్వీకి మోడ్రన్ దుస్తుల కంటే చీరలే చాలా బాగున్నాయే అనే ఫీలింగ్ కలుగుతోంది. కాగా ఈ ఫోటోలు ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఇదిలా ఉండగా మరో వైపు ఈ బ్యూటీ తమిళంలోనూ అడుగుపెట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. వ్ టుడే సినిమాతో సూపర్ హిట్ కొట్టిన హీరో ప్రదీప్ రంగనాథన్ సరసన జాన్వీ నటించనున్నట్లు తెలుస్తోంది. ఈ మూవీకి విఘ్నేష్ శివన్ (నయనతార భర్త) దర్శకత్వం వహిస్తున్నారట. ఆయనే స్వయంగా వెళ్లి ఈ మూవీ కోసం జాన్వీతో మాట్లాడట. దీంతో జాన్వీ వెంటనే ఒకే చెప్పినట్లు తెలుస్తోంది. బ్యాలెన్స్ గా అటు తెలుగులోనూ ఇటు తమిళంలోనూ తన కెరీర్ ని కంటిన్యూ చేయాలనిప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. వరసగా రెండు హిట్లు పడితే ఇక దక్షిణాదిన జాన్వీ కెరీర్ కి ఎలాంటి డోకా లేదనే చెప్పొచ్చు.

# రాజమౌళిని ఫాలో అవుతున్న సుక్కు



ఇండియన్ టాప్ డైరెక్టర్ గా రాజమౌళి ఇప్పుడు తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు. అయితే రాజమౌళి మూవీ మేకింగ్ విషయం లో చాలా పెర్ఫెక్షన్ కోరుకుంటారు. ఒక సీన్ ఏదైనా తనకి కావాల్సిన విధంగా వచ్చేంత వరకు ఆర్టిస్ట్ లతో మళ్ళీ మళ్ళీ చేయించుకుంటారు. అందుకే రాజమౌళి సినిమా అనేసరికి నటీనటులు కొంత భయపడతారు. కచ్చితంగా రాజమౌళి విజన్ కి తగ్గట్లుగా యాక్టింగ్ చేయాల్సిందే అని ఫిక్స్ అయ్యి ఉంటారు. అయితే రాజమౌళి సినిమా లతో నటులకి పాన్ ఇండియా స్థాయి లో పేరు వస్తుంది కాబట్టి ఎంత కష్టమైన చేయడానికి సిద్ధంగా ఉంటారు. ఫ్రేమ్ టూ ఫ్రేమ్ పక్కా లెక్కలతో రాజమౌళి సినిమాలు చేయడం వలన అతను రెండేళ్ళకి ఒక సినిమా మాత్రమే చేయగలుగుతున్నారు. ఇప్పుడు క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కూడా పుష్ప 2 విషయం లో రాజమౌళి రూట్ ని ఫాలో అవుతున్నారంట. పాన్ ఇండియా లెవల్ లో సినిమా ని మొదటి పార్ట్ కంటే మరింత బెస్ట్ గా చూపించడం కోసం ఫ్రేమ్ టూ ఫ్రేమ్ పెర్ఫెక్షన్ చూసుకుంటున్నట్లు తెలుస్తోంది. అలాగే సీన్ కరెక్ట్ గా వచ్చేంత వరకు టేక్ ల మీద టేక్ లు తీసుకుంటున్నారంట. ఇప్పుడు ఇదే ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఇంత పెర్ఫెక్షన్ కోసం ప్రయత్నం చేయడం వలన పుష్ప 2 షూటింగ్ ఇంకా 20 శాతం మాత్రమే కంప్లీట్ అయినట్లు టాక్. గత ఆరు నెలల నుంచి పుష్ప 2 షూటింగ్ పైన సుకుమార్ ఉన్నారు. అయితే ఇంకా 80 శాతం షూటింగ్ పెండింగ్ లో ఉందనే ప్రచారం నడుస్తోంది. మరి ఇందు లో వాస్తవం ఎంత అనేది తెలియదు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ దశలోనే ఉంది. రష్మిక కూడా ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ లో పాల్గొందంట. హీరో హీరోయిన్స్ కి సంబంధించి కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్లు తెలుస్తోంది. జగపతి బాబు కూడా పుష్ప 2లో కీలక పాత్రలో నటిస్తున్నాడు. అయితే ఆయన పాత్ర ఎలా ఉంటుందనేది మాత్రం క్లారిటీ లేదు.

# చైతూ కోసం గట్టిగానే ప్లాన్ చేస్తున్నారుగా..



అక్కినేని యువ హీరో నాగ చైతన్య కస్టడీ తో డిజాస్టర్ ని ఖాతా లో వేసుకున్నారు. ఇప్పుడు చందూ మొండేటి దర్శకత్వంలో మూవీ చేయడానికి సిద్ధం అవుతున్నారు. గీతా ఆర్ట్స్ ఏకంగా 60 కోట్ల భారీ బడ్జెట్ తో ఈ మూవీ ని నిర్మించనున్నారు. త్వరలో సినిమా కి సంబందించిన అఫీషియల్ ఎనౌన్స్ మెంట్ రానున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ మూవీ కథ నేపథ్యం శ్రీకాకుళం నుంచి పాకిస్తాన్ వరకు తీరప్రాంతం బ్యాక్ డ్రాప్ లో ఉంటుందంట. నాగ చైతన్య ఫిషర్ మెన్ కమ్యూనిటీకి చెందిన వ్యక్తిగా కనిపిస్తాడని టాక్ నడుస్తోంది. నాగ చైతన్య కెరియర్ లోనే భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ గానే దీని ని డిజైన్ చేస్తున్నారని వినికిడి. చైతన్య కూడా ఈ సినిమా లో క్యారెక్టర్ కి తగ్గట్లుగా తనని తాను మార్చుకునే పని లో ఉన్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ సినిమాకి సంబంధించి మరో ఇంటరెస్టింగ్ అప్డేట్ తెరపైకి వచ్చింది. ఈ చిత్రం కోసం మ్యూజిక్ డైరెక్టర్ గా ఏఆర్ రెహమాన్ ని అనుకుంటున్నారంట. ఆయన అయితే పెర్ఫెక్ట్ అని చందూ మొండేటి భావిస్తున్నట్లు టాక్. దేశభక్తి టచ్ ఉండటం తో రెహమాన్ ని తీసుకోవాల ని అనుకుంటున్నారంట. ఒక వేళ ఏ ఆర్ రెహమాన్ కాదంటే నెక్స్ట్ ఆప్షన్ గా అనిరుద్ ని అనుకుంటున్నారు. కచ్చితంగా ఇద్దరి లో ఒకరు కన్ఫర్మ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అఫీషియల్ గా ఇప్పటి వరకు ఈ మూవీ గురించి ఎలాంటి సమాచారం బయటకి రాకున్నా ఇండస్ట్రీ వర్గాల లో ఇప్పుడు ఈ చిత్రం పైనే ఎక్కువ చర్చ నడుస్తోంది. కార్తికేయ 2 తోపాన్ ఇండియా లెవల్ లో బ్లాక్ బస్టర్ కొట్టిన చందూ మొండేటి నాగ చైతన్యతో చేయబోయే సినిమా ద్వారా మరో బిగ్గెస్ట్ హిట్ ని ఖాతాలో వేసుకోవాల ని అనుకుంటున్నారు. దీనికోసమే యూనివర్సల్ అప్పీల్ ఉన్న కథని కంప్లీట్ మాస్ టచ్ తో చెప్పబోతున్నారంట. పీరియాడిక్ జోనర్ లోనే ఈ చిత్రం ఉంటుందని తెలుస్తోంది. ప్రస్తుతం క్యాస్టింగ్ ఫైనల్ చేసే పని లో చిత్ర యూనిట్ ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. త్వరలో పూజా కార్యక్రమాలతో మూవీని స్టార్ట్ చేసే వెంటనే షూటింగ్ కి కూడా వెళ్లనున్నారని వినికిడి.

# బేబీ వైష్ణవి వెరీ టాలెంటెడ్..!



షార్ట్ ఫిలిమ్స్ లో నటించిన వారు వెండితెర మీద రాణించడం చాలా అరుదు. యూట్యూబ్ లో ఆల్రెడీ మంచి ఫాలోయింగ్ ఉన్న కొందరు భామలు సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చినా ఎందుకో ఇక్కడ సరైన గుర్తింపు తెచ్చుకోవడంలో వెనుక పడుతున్నారు. ఆల్రెడీ యూట్యూబ్ హీరోయిన్ గా క్రేజ్ తెచ్చుకున్న చాందిని చౌదరి సిల్వర్ స్క్రీన్ పై సత్తా చాటలేకపోయింది. అయితే వచ్చిన అవకాశాన్ని మాత్రం తన పరంగా ది బెస్ట్ ఇచ్చింది చాందిని అయినా కూడా అమ్మడికి ఆఫర్లు రావట్లేదు. ఇక ఇప్పుడు మరో యూట్యూబ్ హీరోయిన్ సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇస్తుంది. సాయి రాజేష్ డైరెక్షన్ లో ఎస్.కె.ఎన్ నిర్మించిన బేబీ సినిమా లో వైష్ణవి చైతన్య హీరోయిన్ గా నటించింది. ఆనంద్ దేవరకొండ మేల్ లీడ్ గా నటించగా సినిమా లో వైష్ణవి చైతన్య డీ గ్లామరస్ గా కనిపిస్తుంది. యూట్యూబ్ సీరీస్ లో హీరోయిన్ గా సూపర్ పాపులర్ అయిన వైష్ణవి చైతన్య బ్లాక్ బస్టర్ వెబ్ సీరీస్ సాఫ్ట్ వేర్ డెవలపర్ తో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఆ వెబ్ సీరీస్ లో షణ్ముఖ్ జశ్వంత్ తో ఆమె జత కట్టింది. వెబ్ సీరీస్ యూత్ ఆడియన్స్ కి బాగా నచ్చడంతో ఆ సీరీస్ కి మిలియన్ల కొద్దీ వ్యూస్ వచ్చాయి. ఆ తర్వాత సినిమాల్లో చిన్న చిన్న రోల్స్ చేస్తూ వచ్చింది వైష్ణవి చైతన్య. అల్లు అర్జున్ అల వైకుంఠపురములో సినిమా లో బన్నీ సిస్టర్ గా నటించింది. నాని టక్ జగదీష్ లో కూడా ఛాన్స్ అందుకుంది వైష్ణవి. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ వాలిమై సినిమాలో కూడా వైష్ణవి చైతన్య అవకాశం దక్కించుకుంది. ఇక లీడ్ హీరోయిన్ ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్న వైష్ణవి కి బేబీ రూపం లో లక్కీ ఆఫర్ దొరికింది. సినిమా లో హీరోయిన్ పాత్రకు చాలా స్కోప్ ఉందని ట్రైలర్ చూస్తేనే తెలుస్తుంది. ఇప్పటివరకు యూట్యూబ్ సీరీస్ లతో అలరించిన వైష్ణవి బేబీ ఇక మీద సిల్వర్ స్క్రీన్ మీద కూడా తన నటన తో ఆకట్టుకోవాలని చూస్తుంది. యూట్యూబ్ సీరీస్ లతోనే తన సోషల్ మీడియా ఫాలోవర్స్ ని దాదాపు 1 మిలియన్ దగ్గరగా చేర్చుకున్న వైష్ణవి చైతన్య ఆఫ్టర్ బేబీ రిలీజ్ ఫాలోవర్స్ సంఖ్య కూడా పెరిగే ఛాన్స్ ఉంది. మొత్తానికి బేబీ తో అమ్మడి ఫేట్ మారబోతుందని చెప్పొచ్చు. బేబీ హిట్ పడితే వైష్ణవికి వరుస ఆఫర్లు వచ్చే ఛాన్స్ ఉంది.



# రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్య రెండో పెళ్లి?



బ్రేకప్ కథలు షాకిస్తున్నాయ్. విభేధాలతో విడిపోతున్నవారిలో సెలబ్రిటీలు సామాన్యులు అనే తేడా లేదు. సూపర్ స్టార్ రజినీకాంత్ కుమార్తె ఐశ్వర్య ధనుష్ నుంచి విడిపోయిన సంగతి తెలిసిందే. ఐశ్వర్య ఇద్దరు పిల్లలతో ఒంటరి తల్లిగా ఉన్నారు. పిల్లల బాధ్యతలు నెరవేరుస్తూనే ఓ సినిమాకు దర్శకత్వం కూడా చేస్తోంది. ఇప్పుడు తమిళ మీడియాలో ఐశ్వర్య రెండో పెళ్లిపై పుకార్లు ఊపందుకున్నాయి. కోలీవుడ్ కి చెందిన ఓ హీరోతో ఐశ్వర్య ఓ రిసార్ట్ లో కనిపించడంతో అతడిని రెండో పెళ్లి చేసుకోబోతోందంటూ ప్రచారం సాగుతోంది. నిజానికి ఐశ్వర్య - ధనుష్ బ్రేకప్ ఊహించనిది. ధనుష్ కి అన్ని కష్టాల్లో అండగా నిలిచిన ఐశ్వర్యకు అతడు అన్ని విధాలా తోడు నీడగా నిలిచాడు. ధనుష్ తండ్రికి సంబంధించిన సమస్యల సమయంలో ఐశ్వర్య మద్దతుగా నిలవడమే గాక.. సుచీలీక్స్ వ్యవహారంలోను ధనుష్ ని తప్పు పట్టక అతడికి అండగా నిలిచారు. కానీ ఐశ్వర్య - ధనుష్ విడిపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. దాదాపు 18 సంవత్సరాల సుదీర్ఘ వైవాహిక ప్రయాణాన్ని అకస్మాత్తుగా ముగించడం అభిమానులకు షాకిచ్చింది. ఈ జంట విడిపోవడానికి సరైన కారణం తెలియదు. దీనికి తోడు ఐశ్వర్య - ధనుష్ అధికారికంగా విడిపోయిన తర్వాత మళ్లీ కలిశారని పుకార్లు వచ్చాయి. ఈ జంటను కలిపేందుకు రజనీకాంత్ స్వయంగా ప్రయత్నించారని కథనాలొచ్చాయి. అయితే ఇవన్నీ అవాస్తవమని తేలింది. ఇప్పుడు ఐశ్వర్య రెండో పెళ్లిపై దృష్టి సారించిందని కోలీవుడ్ మీడియాలో కథనాలు వైరల్ అవుతున్నాయి.

# ఆ తెలుగు సినిమాను బేస్ చేసుకుని రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహాని తెరకెక్కిందా?

కరణ్ జోహార్ ఇండస్ట్రీలో పాతిక సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చాలా ఏళ్ల తర్వాత రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహాని సినిమాతో మళ్లీ మెగా ఫోన్ పట్టాడు. ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్‌లు సినిమాపై తిరుగులేని అంచనాలు నెలకొల్పాయి. పైగా అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కినట్లు ట్రైలర్ చూస్తే స్పష్టం అయింది. రణ్‌వీర్ సింగ్, ఆలియా భట్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా మరో మూడు వారాల్లో ప్రేక్షకులు ముందుకు రానుంది. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా తెలుగులో బంపర్ హిట్టయిన ఓ సినిమా కథను బేస్ చేసుకుని తెరకెక్కినట్లు హిందీ మీడియా వర్గాల సమాచారం.పదిహేడేళ్ల క్రితం తెలుగులో వచ్చిన బొమ్మరిల్లు సినిమా కథను బేస్ చేసుకుని ఈ సినిమా తెరకెక్కిందని తెలుస్తుంది. జెనీలియాను ఎందుకు ఇష్టపడుతున్నానో నిరూపించడానికి సిద్ధార్థ్ వారం రోజుల పాటు ఆమెను తమతో పాటు ఇంట్లో ఉండేలా ఫ్యామిలీతో ఒప్పందం కుదుర్చుకుంటాడు. వారం రోజుల తర్వాత ఇంట్లో వాళ్లందరికీ జెనిలియా నచ్చుతుంది. ఆ తర్వాత సిద్దార్థ సెలక్షన్ సరైనదేనని ప్రకాష్ రాజ్ నమ్ముతాడు. ఇక రాకీ ఔర్ రాణీకి ప్రేమ్ కహాని కథ కూడా ఇంచు మించు అలానే ఉంది. వీళ్ల పెళ్లి జరగాలంటే మూడు నెలల పాటు తమ కుటుంబాలను మార్చుకోవాలని వీరిద్దరూ నిర్ణయించుకుంటారు. ఈ క్రమంలో ఆలియా ఇంటికి రణ్‌వీర్ సింగ్, రణ్‌వీర్ ఇంటికి ఆలియా వెళ్తుంది. మరి చివరికి వీళ్ల పెళ్లిని పెద్దలు అంగీకరించారా అన్న నేపథ్యంలో సినిమా తెరకెక్కింది.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com